www.vaarthavedhikasurya.com
RNI NO :TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

విలేకరులు కావలెను:

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సొల్లేటి గోవర్ధనాచారి — 9848246781

పోలోజు శ్రీనివాసాచారి — 9985389183

| తెలంగాణ TELANGANA | సంపుటి : 1 VOLUME : 1 | సంచిక : 253 ISSUE : 253 | శనివారం, ఫిబ్రవరి 7, 2026 SATURDAY, FEBRUARY 07, 2026 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాస చారి EDITOR : POLOJU SRINIVASA CHARY | పేజీలు : 8 PAGES : 8 | వెల : 5-00 RS : 5-00 |
|---|---|---|---|---|---|---|

## రేవంత్ ట్రాప్‌లో పడొద్దు

- తెలంగాణ గడ్డపై వికృత రాజకీయ క్రీడ నడుస్తోంది
- ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు కేసీఆర్ పై విషం చిమ్ముతున్నారు
- ఇది ఉద్యమ చరిత్రపై జరుగుతున్న దాడి
- రాష్ట్రాన్ని ప్రగతి బాటలో నడిపిన శిల్పి కేసీఆర్
- మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలిచ్చే తీర్పే ఆయనకిచ్చే అసలైన గౌరవం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్



**మెదక్, ఫిబ్రవరి 6, వార్త వేదిక సూర్య :** కేవలం తన వైఫల్యాలను హామీల అమలును కప్పిపుచ్చుకోవడానికి కీలకమైన మున్సిపల్ ఎన్నికల వేళ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తిట్ల దండకం అందుకున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రేవంత్ రెడ్డి తిట్ల ట్రాప్‌లో పడవద్దని తెలంగాణ సమాజానికి, గులాబీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణ గడ్డపై ప్రస్తుతం ఒక వికృతమైన రాజకీయ క్రీడ నడుస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పద్నాలుగేళ్ల సుదీర్ఘ పోరాటంతో, ఢిల్లీ పీఠాన్ని గడగడలాడించి స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన నాయకుడు కేసీఆర్ అని గుర్తు చేశారు. ఒక తండ్రిలా ఈ రాష్ట్రాన్ని అక్కున చేర్చుకుని, తెలంగాణను ప్రగతి బాటలో నడిపించిన శిల్పి ఆయనేనని కొనియాడారు. కేసీఆర్ ఎప్పుడూ బిరుదుల కోసం, సన్మానాల కోసం పాకులాడలేదని, తెలంగాణ ప్రజల శ్రేయస్సు, సంక్షేమమే ఆయనకు నిజమైన సత్కారమని కేటీఆర్ స్పష్టం చేశారు.నేడు అధికార గర్వంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి కేసీఆర్ వ్యక్తిత్వంపై విషం మిగతా 2 లో



# గోడౌన్‌లు ఫుల్

# టెండర్లు నిల్..

## దొడ్డు బియ్యానికి రాని టెండర్లు

- మూడేండ్లుగా గోడౌన్లలో 1.5 లక్షల టన్నుల బియ్యం
- క్యూలో 24 లక్షల టన్నులు
- త్వరలో మరో 12 లక్షల టన్నులు
- కిలో రూ. 24 చొప్పున టెండర్ పిలిచినా స్పందించని ప్రైవేటు వ్యాపారస్తులు
- ఏదో ఒక ధరకు విక్రయించి నష్టాన్ని తగ్గించుకునేందుకు సివిల్ సప్లై శాఖ యత్నం



**హైదరాబాద్, ఫిబ్రవరి 5, (వార్త వేదిక సూర్య):** దొడ్డుబియ్యం వదిలించుకునేందుకు పౌరసరఫరాల శాఖ మల్లగుల్లాలు పడుతోంది. ఇప్ప టికే మూడేండ్లుగా మూలుగుతున్న 1.5 లక్షల టన్నుల దొడ్డు బియ్యాన్ని ఎలాగైనా వదిలించుకుందామని చూసేంతలో.. మరో 24 లక్షల టన్నుల దొడ్డు బియ్యం క్యూలో ఉన్నాయి. ఇదీ కాకుండా.. వచ్చే ఏప్రిల్‌లో మరో 12 లక్ష ల టన్నుల దొడ్డు బియ్యం రానున్నాయి.. వీటన్నింటినీ పరిగణలోకి తీసుకుంటే.. నష్టం మాట అటుంచితే.. అసలుకే మోసం వచ్చే పరిస్థితి కనపడుతోంది.దీంతో పౌర సరఫరాల విభా గం ఎలాగైనా ఈ దొడ్డురకం బియ్యం ఇబ్బందులను అధిగమించాలనే ప్రయత్నాలను ముమ్మరం చేస్తోంది. తక్కువ నష్టంతో అయినా ఫరవా లేదు.. పూర్తిగా నష్టపోకుండా చూసుకుంటే అదే పదివేలు అనే పరిస్థితి నెలకొంది. దీనిపైనే మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తీవ్ర ఆలోచన చేస్తున్నారు. అటు ప్రజాధనాన్ని నష్టపోకుండా.. ఇటు సర్కారుకు భారం కాకుండా.. వీలైనంత తక్కువ నష్టంతో బయటపడే మార్గాలను మంత్రి ఉన్నతాధికారులతో సమాలోచనలు చేస్తున్నారు.గడిచిన మూడేండ్లుగా 1.5 లక్షల టన్నుల దొడ్డు రకం బియ్యం గోదాముల్లో మూలుగుతున్నాయి. ప్రజలకు పూర్తిగా సన్నరకం బియ్యం అందిస్తున్న నేపథ్యంలో.. రాష్ట్రంలోని రైతుల నుంచి సేకరించిన దొడ్డురకం ధాన్యాన్ని మిల్లింగు చేసిన తరువాత.. సెంట్రల్ కోటా కింద ఎఫ్‌సీఐకి బియ్యం ఇచ్చిన తరువాత కూడా 1.5 లక్షల టన్నుల దొడ్డు బియ్యం మిగిలాయి. వాస్తవానికి మొత్తం ఖర్చు చూసుకుం టే.. కిలో రూ. 36.50 పైసలు పడింది.అయితే, మూడేండ్ల నుంచి కిరాయి మిగతా 2 లో

## మీకు చేతకకాపోతే చెప్పండి

- ఫిరాయింపులపై స్పీకర్ గడ్డంప్రసాద్ కు సుప్రీం ఫైనల్ వార్నింగ్
- మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మరింత గడువు కోరిన ప్రభుత్వ న్యాయవాది
- మూడు వారాల సమయమిచ్చిన న్యాయ స్థానం
- లేదంటే కోర్టు ధిక్కరణగా పరిగణిస్తామని హెచ్చరిక

2 లో



## ఇచ్చిన హామీలేవీ కాంగ్రెస్ నెరవేర్చలేదు

రేవంత్..ప్రజలకు నరకం చూపిస్తున్నడు
సంక్షేమ పథకాలన్నీ బంద్ పెట్టిండు
సిగాచి బాధితులకు ఇంతవరకు నష్టపరిహారం ఇవ్వలేదు
మాజీ మంత్రి హరీశ్ రావు
ఇస్నాపూర్ మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారం

2 లో





## బీఆర్ఎస్ బీసి వ్యతిరేక పార్టీ

- రిజర్వేషన్లకు వ్యతిరేకంగా కోర్టులో పిటిషన్ వేసిన వ్యక్తికి టికెట్ ఎలా ఇచ్చారు
- ఈ నెల 12న హైదరాబాద్ లో ఉద్యమకారుల ఆత్మగౌరవ సభ
- జాగృతి అధ్యక్షురాలు కవిత

2 లో

- మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి సిద్ధం
- 7,8 తేదీల్లో జనసేన, బీజేపీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం
- నిజామాబాద్, వరంగల్ లో సెటిలర్ల ఓట్లపై ప్రభావం
- గతంలో తెలంగాణ ప్రజల పట్ల ఆయన చేసిన వ్యాఖ్యల వీడియోలు సోషల్ మీడియాలో వైరల్
- పక్క రాష్ట్ర నేతల రాకపై సొంత పార్టీలోనే విమర్శలు
- మళ్లీ తెరపైకి తెలంగాణ సెంటిమెంట్ ను తేవాలని విపక్షాల వ్యూహం
- రాజకీయ వర్గాల్లో భిన్నాభిప్రాయాలు



## తెలంగాణలో పవనం వీచేనా..?

2 లో

## జయలలిత ఆస్తులు వేలం!

2 లో

## ముగ్గురు మావోలు హతం

7 లో

## ఇస్లామాబాద్‌లో భారీ పేలుళ్లు

7 లో

## రేవంత్.. నా నోరు నొక్కేస్తున్నారు

2 లో

# గోడౌన్‌లు ఫుల్.. టెండర్లు నిల్..

**మొదటి పేజీ తరువాయి**

చెల్లించి.. వీటిని గోదాముల్లో రక్షిస్తున్నారు. కొంత మొత్తం రేషన్ డీలర్ల వద్ద, ఎంఎల్ఎస్ పాయింట్ల వద్ద ఉన్నాయి. మూడేండ్లుగా అలాగే ఉండటంతో ఇందులో సుమారు 15 నుంచి 20 వేల టన్నుల బియ్యం ఇప్పటికే ఎలుకలు, పందికొక్కులు బారినపడి, అలాగే ముక్కిపోయినట్టుగా అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో మిగతావికూడా ఎందుకూ పనికిరానివిగా మారకముందే.. ఏదో ఒక ధర కు విక్రయిస్తే.. తక్కువ నష్టంతో బయటపడవచ్చనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం కిలో రూ. 24 చొప్పున టెండర్ పిలిచింది.అయితే దీనికి కూడా ప్రైవేటు వ్యాపారస్తులు స్పందించలేదు. అంత ధర తాము పెట్టలేమని ముందుకు రాలేదు. దీనితో ఇప్పుడు మరో రూ. 2 తగ్గిం చి.. కిలోకు రూ. 22తో టెండర్లు పిలవడానికి ప్రయత్నాలు మొదలెట్టింది. మొత్తంగా చూసుకుంటే.. 1.5 లక్షల టన్నుల బియ్యంను రూ. 22 తో అమ్మివేస్తే (రూ. 36.50 పైసలకు కిలో చొప్పున కొనుగోలు చేశారు) ఎంత లేదన్నా సుమారు రూ. 180 నుంచి రూ. 200 కోట్ల వరకు ప్రభుత్వానికి నష్టం వాటిల్లుతుంది.అయితే, ఈ నష్టం గురించి ఆలోచిస్తూ.. మరింత జాప్యం చేస్తే.. మొత్తం బియ్యమే పనికిరాకుండాపోయే ప్రమాదం ఉంది. అలా జరిగితే మొత్తం బియ్యాన్ని సముద్రంలో పారబోయాల్సిందే గానీ.. ఎవరు రూపాయికి కూడా కొన రు. దానికంటే.. రూ. 200 కోట్ల నష్టంతోనైనా ఈ బియ్యాన్ని అమ్మివేయడమే లాభదాయకమని ప్రభుత్వం భావిస్తోంది. మూడేండ్ల కిందటి దొడ్డు బియ్యం పరిస్థితి ఇలా ఉంటే.. మరో ప్రమాదం సివిల్ సప్లై శాఖను వేధిస్తోంది.

గడిచిన రెండు సీజన్లలోనూ రైతుల పండించిన దొడ్డురకం ధాన్యా న్ని కొనుగోలు చేసిన సివిల్ సప్లై విభాగం.. కేంద్రం కోటా కింద ఎఫ్‌సీఐకి పంపించాల్సిన బియ్యాన్ని పంపించింది. అయినా.. ఒక్కో సీజన్‌లో సుమారు 12 లక్షల టన్నుల దొడ్డు బియ్యం అలాగే ఉన్నాయి. అంటే మొత్తం 24 లక్షల టన్నుల దొడ్డు బియ్యం గోదాముల్లో రెడీగా ఉన్నాయి. వాటి పరిస్థితి ఏంటనే ప్రశ్నకూడా ఉదయిస్తోంది.దీనిగురించి ఆలోచిస్తుండగానే.. ఈ ఏప్రిల్‌లో.. (ఈ రబీ పంట) మరో 12 లక్షల టన్నుల దొడ్డు బియ్యం రానున్నాయి. అంటే.. ఏప్రిల్-మే నాటికి మొత్తం 36 లక్షల టన్నుల దొడ్డు బియ్యం అందుబాటులో ఉండనున్నాయి. మూడేండ్ల కిందటి 1.5 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యాన్ని వదిలించుకోవ డానికే నానా తంటాలు పడుతున్న పౌరసరఫరాల శాఖ.. రాబోయే నాలుగై దు నెలల్లో 36 లక్షల టన్నుల దొడ్డు బియ్యా న్ని ఏం చేయాలనేది ఇప్పటి నుంచే తొలుస్తున్న ప్రశ్న.ఇప్పటి వరకు పరిస్థితిని పరిశీలిస్తే.. 1.5 లక్షల టన్నుల దొడ్డు బియ్యాన్ని రూ. 22లకే అమ్మితే.. సుమారు రూ. 200 కోట్ల నష్టం వస్తుంది. అదే విధంగా 36 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యాన్ని కూడా అమ్మితే మొత్తం సుమారు రూ. 7000 కోట్ల నష్టం వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. రైతుల నుంచి దొడ్డు రకం ధాన్యం కొనుగోలు చేసి, మిల్లింగ్ చేసి, గోదాములకు తరలించే వరకు ఒక్కో కిలోకు రూ. 36.50 పైసలు ఖర్చు అవుతుంది. అవే దొడ్డు బియ్యా న్ని కిలోకు రూ. 22 లకే అమ్మివేస్తే.. ఎంత లేదన్నా సుమారు రూ. 5000 కోట్లు నష్టపోయినట్టే. దీనితోపాటు వడ్డీ నష్టం కూడా సుమారు రూ. 1000 కోట్ల వరకు ఉంటుంది. వీటన్నింటినీ అమ్మకం పూర్తయి కొనుగోలు చేసినవారు తీసుకెళ్లే వరకు గోదాములకు కిరాయి రూపంలో మరో రూ. 350 కోట్ల వరకు ఖర్చవుతుంది. అంటే ఏతావాతా చూసుకుంటే.. మొత్తం సుమారు రూ. 7000 కోట్ల నష్టం వాటిల్లక తప్పని పరిస్థితే కనపడుతోంది. అందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉండకతప్పదు. ఎందుకంటే.. ఏమాత్రం ఆలస్యం చేసినా.. ఇవన్నీ ముక్కిపోయి.. పనికిరాకుండా పోతే.. మొత్తానికి మొత్తమే మునిగిపోయే పరిస్థితి తలెత్తుతుంది. రూ.7వేల కోట్ల నష్టాన్ని భరిస్తే.. ఇంకో రూ. 7 వేల నుంచి రూ. 8 వేల కోట్లన్నా వస్తాయి. లేదంటే.. మొత్తం సుమారు రూ. 14 వేల నుంచి రూ. 15 వేల కోట్లు మొత్తం మునిగిపోక తప్పదు.ప్రస్తుతం మన రాష్ట్రంతో పాటు.. పక్క రాష్ట్రాల్లో.. సమీప దేశాల్లోనూ దొడ్డు బియ్యానికి డిమాండ్ లేదు. మన రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వం సన్నబియ్యమే రేషన్ దుకాణాల ద్వారా సరఫరా చేస్తోంది.

ఇక సంక్షేమ హాస్టళ్లలోనూ సరేసరి సన్నబియ్యంతోనే భోజనాలు పెడుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర రైతాంగం సన్న రకం ధాన్యం పండించే దిశగా కొంతమేర మళ్లినప్పటికీ.. పూర్తిగా ఇంకా మరలలేదు. దీనితో ప్రతి సీజన్‌లోనూ వస్తున్న దొడ్డు రకం ధాన్యాన్ని ప్రభుత్వం కొనకతప్పని పరిస్థితి నెలకొంది.సన్నరకం ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 బోనస్‌ను ప్రభుత్వం ఇస్తోంది. దీనితో సుమారు 8 జిల్లాల్లో ఎక్కువ మంది రైతులు సన్నరకం ధాన్యం వైపు మళ్లారు. మిగిలిన జిల్లాల్లోనూ రైతాంగాన్ని దొడ్డు రకం నుంచి సన్నరకం ధాన్యం వైపు మళ్లించాల్సిన అవసరం ఉంది. ఇలా ప్రతియేటా నష్టపోయేకన్నా.. అసలు రైతాంగానికి అవగాహన కల్పించి.. వారిని దొడ్డు ధాన్యం నుంచి సన్న ధాన్యం దిశగా మళ్లిస్తే అందరికీ మంచిదనే ఆలోచనలో పౌరసరఫ రాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉన్నట్టు సమాచారం.

# జయలలిత ఆస్తులు వేలం

**చెన్నై, ఫిబ్రవరి 6, :** తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత జయలలిత ఆస్తులపై ఆదాయ పన్ను శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. పన్ను చెల్లించకపోతే ఆస్తులను వేలం వేస్తామని మద్రాస్ హైకోర్టుకు ఐటీ శాఖ వివరించింది. జయ ఆస్తులకు సంబంధించి ఐటీ శాఖకి సుమారు ఇరవై కోట్లు పన్ను చెల్లించాల్సి ఉంది. ఈ క్రమంలో జయ వారసులుగా ఉన్న దీప, దీపక్ ఇద్దరికి పన్ను చెల్లించాలని ఐటీ శాఖ నోటీసులు పంపించింది. ఐటీ శాఖ పంపించిన నోటీసులకు వ్యతిరేకంగా జయ మేనకోడలు దీప, మేనల్లుడు దీపక్ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు.

కాగా, జనవరి నెలాఖరు వరకు చెల్లించాల్సి ఉన్న ఆదాయపు పన్ను, ఆస్తి పన్ను సుమారు ఇరవై కోట్లకిపైగా ఉందని ఐటీ శాఖ అంచనా వేసింది. ఇప్పటివరకు కోటి పన్నెడు లక్షల వరకు మాత్రమే చెల్లించినట్టు ఐటీ అధికారులు కోర్టుకు తెలిపారు. అవినీతి కేసుకు సంబంధించి జయ ఆస్తులను సీజ్ చేశాం కాబట్టి ఆదాయపు పన్ను , ఆస్తి పన్ను చెల్లించకపోతే ఆ ఆస్తులను వేలం వేస్తామని కోర్టుకు ఐటీ శాఖ స్పష్టం చేసింది.

మద్రాస్ హైకోర్టు తదుపరి విచారణను ఫిబ్రవరి 18వ తేదీకి వాయిదా వేసింది. జయలలిత చనిపోయిన మరుసటి రోజు నుంచి ఆస్తులు ఎవరికి దక్కాలన్న విషయంలో చాలా రోజులు వివాదం నడిచింది. అయితే ఆమె ఆస్తులు మేనల్లుడు, మేనకోడలికే చెల్లుతాయని కోర్టు ప్రకటించింది. దీంతో ఐటీ శాఖ ఇద్దరికి పన్ను చెల్లించాలని ఆదేశాలు జారీ చేసింది

# మేడారంలో రికార్డు స్థాయి హుండీ ఆదాయం

**వరంగల్, ఫిబ్రవరి 6, (వార్త వేదిక సూర్య):** ఆసియాలోనే అతి పెద్ద గిరిజన పండుగగా ప్రసిద్ధి చెందిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ముగిసిన అనంతరం భక్తులు అమ్మవార్లకు సమర్పించుకున్న కానుకల లెక్కింపు ప్రక్రియ హనుమకొండ జిల్లాలో అత్యంత పకడ్బందీగా సాగుతోంది. హనుమకొండ జిల్లా కేంద్రంలో జరుగుతున్న ఈ లెక్కింపు ప్రక్రియలో భక్తుల భక్తి చాటుతూ హుండీలు కాసుల వర్షం కురిపిస్తున్నాయి. జాతర ముగిసిన తర్వాత అమ్మవార్ల సన్నిధిలో ఉంచిన హుండీలను జిల్లా కేంద్రానికి తరలించి, అధికారుల సమక్షంలో లెక్కిస్తున్నారు. తొలి విడతలోనే భారీ ఆదాయం తాజా సమాచారం ప్రకారం, మేడారం జాతరకు సంబంధించి హుండీల లెక్కింపులో కీలక ఘట్టం పూర్తయ్యింది. ఈ రోజు జరిగిన లెక్కింపులో మొత్తం 125 హుండీల కౌంటింగ్ పూర్తి చేసినట్టు దేవాదాయశాఖ అధికారులు వెల్లడించారు. కేవలం 125 హుండీల ద్వారానే ప్రభుత్వాని కి మరియు అమ్మవార్ల ఆలయానికి 2, 49, 65,000 ఆదాయం లభించింది. మేడారం జాతర వైభవాన్ని బట్టి ఈసారి హుండీల సంఖ్య కూడా భారీగానే ఉంది. జాతర ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం, కానుకల సేకరణ కోసం అధికారులు మొత్తం 828 హుండీలను ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు పూర్తి అయిన 125 హుండీలు మొత్తం సంఖ్యలో కేవలం ఒక చిన్న భాగం మాత్రమే. మిగిలిన 703 హుండీల లెక్కింపు ప్రక్రియ రాబోయే రోజుల్లో నిరంతరాయంగా కొనసాగనుంది. ఈ లెక్కన చూస్తే, మొత్తం లెక్కింపు పూర్తి అయ్యే సరికి మేడారం ఆదాయం రికార్డు స్థాయికి చేరుకుంటుందని అధికారులు భావిస్తున్నారు. దేవాదాయ శాఖ అధికారులు ఈ లెక్కింపు ప్రక్రియలో అత్యంత పారదర్శకతను పాటిస్తున్నారు. హుండీల ద్వారా లభ్యమవుతున్న ఆదాయాన్ని ఎప్పటికప్పుడు లెక్కించి, వాటిని వెంటనే బ్యాంకులో జమ చేస్తున్నట్టు అధికారులు తెలిపారు. నగదు రూపంలో వస్తున్న ఆదాయంతోపాటు, భక్తులు సమర్పించిన బంగారం, వెండి ఇతర విలువైన వస్తువులను కూడా నిబంధనల ప్రకారం భద్రపరుస్తున్నారు. హుండీ లెక్కింపు కేంద్రం వద్ద పోలీసులు, దేవాదాయ శాఖ సిబ్బంది కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాల నిఘాలో ఉన్నతాధికారుల సమక్షంలో ఈ లెక్కింపు సాగుతోంది. మేడారం జాతరలో కోట్లాది మంది భక్తులు పాల్గొనడం, వారంతా తమ మొక్కులు చెల్లించుకోవడంతో హుండీలకు ఈ స్థాయిలో ఆదాయం రావడం సహజమని అధికారులు పేర్కొంటున్నారు.

# తెలంగాణలో పవనం వీచేనా..

## 7,8 తేదీల్లో జనసేన, బీజేపీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం

**హైదరాబాద్, ఫిబ్రవరి 6, (వార్త వేదిక సూర్య):** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ తరపున ప్రచారం చేయడానికి పవన్ కళ్యాణ్ సిద్ధమవ్వడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. పవన్ తో ప్రత్యేకంగా సమావేశం అయిన తెలంగాణ బీజేపీ చీఫ్ రామచంద్రరావు, కిషన్ రెడ్డి ఆయనను ప్రచారానికి ఒప్పించారు. ఒక జాతీయ పార్టీగా ఉన్న బీజేపీ, పక్క రాష్ట్రపు నాయకుడిని .. అదీ కూడా పోటీలో ఉన్న పార్టీ నేతను ప్రచారానికి ఆహ్వానించడంపై రాజకీయ వర్గాలు భిన్నంగా స్పందిస్తున్నాయి. తెలంగాణ బీజేపీలో బండి సంజయ్, ఈటల రాజేందర్, కిషన్ రెడ్డి వంటి బలమైన నేతలు ఉన్నప్పటికీ.. పవన్ కళ్యాణ్‌ను రంగంలోకి దించడం వెనుక ఆ పార్టీ సొంత నాయకత్వంపై నమ్మకం కోల్పోయిందా? లేక ఇదొక వ్యూహాత్మక అడుగా? అనే చర్చ మొదలైంది. పొరుగు రాష్ట్ర నాయకులపై ఆధారపడటం వల్ల స్థానిక నేతల ప్రాధాన్యత తగ్గుతుందనే వాదన వినిపిస్తోంది.సెలబ్రిటీ ప్రచారకులు ఓట్లను ఎంతవరకు ప్రభావితం చేస్తారనేది ఎప్పుడూ ఒక మిస్టరీగానే ఉంది. గతంలో అనేక ఎన్నికల్లో సినీ గ్లామర్ ఉన్న నేతలు ప్రచారం చేసినా, అవి ఓట్లుగా మారుతాయా అంటే కచ్చితమైన సమాధానం లేదు. పవన్ కళ్యాణ్ విషయానికి వస్తే, ఆయనకు తెలంగాణలో యువతలో భారీ ఫాలోయింగ్ ఉంది. కానీ, ఆ ఫాలోయింగ్ బీజేపీ అభ్యర్థుల బాక్సుల్లో ఓట్లుగా మారుతుందా? లేక కేవలం సభలకు జనాలను రప్పించడానికే పరిమితమవుతుందా? అన్నది చూడాలి. గతంలో గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో పవన్ మద్దతు బీజేపీకి కొంత ప్లస్ అయినప్పటికీ, అప్పట్లో ఉన్న పరిస్థితులు వేరు, ఇప్పుడున్న రాజకీయ సమీకరణాలు వేరు.తెలంగాణలో స్థానికత అనేది ఎప్పుడూ ఒక సున్నితమైన అంశం. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వంటి వారు ఇప్పటికే పవన్‌ను ఆంధ్ర నాయకుడు అని ముద్ర వేస్తూ విమర్శలు ఎక్కుపెట్టారు.

పవన్ కళ్యాణ్ గతంలో తెలంగాణ ఉద్యమ సమయంలో, ఆ తర్వాత చేసిన కొన్ని వ్యాఖ్యలను విపక్షాలు ఇప్పుడు అస్త్రాలుగా వాడుకుంటున్నాయి. ఇటీవల దిష్టి పేరుతో పవన్ చేసిన వ్యాఖ్యలనూ బయటకు తీస్తున్నారు. పొరుగు రాష్ట్రం నుంచి వచ్చి ఇక్కడ రాజకీయాలను శాసించాలని చూడటం తెలంగాణ ఆత్మగౌరవానికి దెబ్బ అనే వాదనను కాంగ్రెస్ బలంగా ప్రజల్లోకి తీసుకెళ్తోంది. దీనిని ఎదుర్కోవడం బీజేపీ-జనసేనకి ఒక సవాలుగా మారనుంది.బీజేపీ వ్యూహం ప్రకారం.. నిజామాబాద్, వరంగల్ వంటి నగరాల్లో సెటిలర్ల ఓట్లు , యువత ఓట్లు కీలకం. ఈ వర్గాలను ఆకర్షించడంలో పవన్ కళ్యాణ్ ప్రభావం ఉంటుందని ఆ పార్టీ గట్టిగా నమ్ముతోంది. ఒక జాతీయ భావజాలం ఉన్నప్పుడు ప్రాంతీయ సరిహద్దులు అడ్డంకి కాదు అని బీజేపీ సమర్థించుకుంటోంది. అయినప్పటికీ, తెలంగాణ మట్టి వాసన తెలిసిన, ఇక్కడి సమస్యలపై పోరాడే సొంత నేత ప్రచారానికి నాయకత్వం వహిస్తే వచ్చే మైలేజ్ వేరుగా ఉంటుంది. కేవలం సెలబ్రిటీలపైనే ఆధారపడితే, క్షేత్రస్థాయిలో పార్టీ క్యాడర్ డీలా పడే ప్రమాదం కూడా ఉంది.పవన్ కళ్యాణ్ ప్రచారం బీజేపీకి గ్లామర్ తీసుకురావచ్చు కానీ, అది కేవలం క్రౌడ్ పుల్లర్ గానే మిగిలిపోతుందా లేదా 'గేమ్ ఛేంజర్' గా మారుతుందా అనేది ఫలితాలే తేలుస్తాయి. రాజకీయాల్లో నేతలకు కావాల్సింది ప్రచారం కంటే ముఖ్యమైనది స్థానిక సమస్యల పరిష్కారం, ప్రజలతో ఉన్న అనుబంధం. ఈ ఎన్నికలు అటు పవన్ కళ్యాణ్ క్రేజ్‌కు, ఇటు తెలంగాణ బీజేపీ నాయకత్వ పటిమకు ఒక అగ్నిపరీక్షగా నిలవనున్నాయి.

### సెంటిమెంట్ రగిల్చే ప్రయత్నం

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ తొందరపాటు నిర్ణయాలు తీసుకుందన్న కామెంట్స్ వినపడుతున్నాయి. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో జనసేన మద్దతు తీసుకోవడం ఒక రకంగా గెలిచే మున్సిపాలిటీ ఫలితాలపై కూడా ఈ ప్రభావం చూపుతుందని అంటున్నారు. పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ లో ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారు. అలాగే బీజేపీతో పొత్తుతో ఉన్నారు. అంత వరకూ ఓకే. కానీ ఆయన ఇటీవల చేసిన కామెంట్స్ ను ఇప్పుడు ఇతర పార్టీలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించుకునే అవకాశాలున్నాయి. పవన్ కళ్యాణ్ పార్టీ జనసేనకు తెలంగాణలో క్యాడర్ లేదు. ఓటు బ్యాంకు కూడా లేదు. సినిమా అభిమానం వేరు. పవన్ ను అభిమానించే యువకులు సయితం తెలంగాణలో ఏదో ఒక పార్టీ పట్ల సానుకూలతతో ఉంటారు. అందులో బీజేపీ కూడా ఉండొచ్చు.గా ఇటీవల తూర్పు గోదావరి జిల్లాలో పవన్ కళ్యాణ్ ఇక్కడి కొబ్బరి తోటలు ఎండి పోవడానికి కారణం దిష్టి అని అన్నారు. రాష్ట్రం విడిపోవడానికి కోనసీమ పచ్చటి అందాలని, కోనసీమ కొబ్బరి చెట్లకు తెలంగాణ వారి దిష్టి తగిలిందన్న అర్థం వచ్చే రీతిలో వ్యాఖ్యానించారు. జనసేన, బీజేపీకి మద్దతిస్తుందని, పవన్ కళ్యాణ్ ఈ నెల 7, 8 తేదీల్లో తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో ప్రచారం చేస్తారని ప్రకటన వచ్చిన తర్వాత సోషల్ మీడియాలో ఆ వీడియోలను వైరల్ చేస్తున్నారు. సాక్షాత్తూ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కూడా పవన్ అలాంటి వ్యాఖ్యలు చేసి ఇప్పుడు తెలంగాణ ప్రజల ఓట్ల కోసం రావడమేంటని అన్నారంటే మరొకసారి సెంటిమెంట్ ను రగిల్చే ప్రయత్నం చేసినట్లయింది.

రాష్ట్రం విడిపోయినప్పుడు తాను తిండి తినలేదని, నిద్రపోలేదన్న పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలను కూడా ప్రత్యర్థులు సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. బీజేపీ తెలంగాణలో బలంగా ఉంది. గత పార్లమెంటు ఎన్నికలలో ఎనిమిది స్థానాల్లో గెలిచింది. అలాంటి బీజేపీ ఇప్పుడు పవన్ కళ్యాణ్ వచ్చి ప్రచారం చేస్తే మున్సిపల్ ఎన్నికల్లో నష్టం వాటిల్లకతప్పదన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి. పట్టణాల్లో జరుగుతున్న ఈ ఎన్నికల్లో సెంటిమెంట్ అంతగా ఉండదని భావించి కమలం పార్టీ పవన్ ను రంగంలోకి దించినప్పటికీ సెంటిమెంట్ ను ప్రత్యర్థులు తీసుకెళితే తీవ్రంగా నష్టపోయే అవకాశముందన్న హెచ్చరికలు సొంత పార్టీ నేతల నుంచి వినిపిస్తుండటం విశేషం. బీజేపీ తన సొంత పంథాలోనే వెళితే మెరుగైన ఫలితాలు కనిపిస్తాయని, ఇలా ఏపీకి చెందిన నేతల సహకారం తీసుకుంటే లబ్ధి కంటే నష్టమే ఎక్కువని అంటున్నారు.

### తెలంగాణ జనసేన నేతలతో పవన్ కళ్యాణ్ భేటి

తెలంగాణ జనసేన నేతలతో అధినేత పవన్ కళ్యాణ్ సమావేశమయ్యారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారం సందర్భంగా సమావేశమైయారు. ఈ సందర్భంగా అయన పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేసారు. 7,8 తేదీల్లో జనసేన అభ్యర్థులకు, బీజేపీ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో అయన పాల్గొంటారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో జనసేన 330 పైగా స్థానాల్లో పోటీ చేస్తుంది.

# ఇచ్చిన హామీలేవీ కాంగ్రెస్ నెరవేర్చలేదు

- రేవంత్.. ప్రజలకు నరకం చూపిస్తున్నడు
- సంక్షేమ పథకాలన్నీ బంద్ పెట్టిండ్రు
- సిగాచి బాధితులకు ఇంతవరకు నష్టపరిహారం ఇవ్వలేదు
- మాజీ మంత్రి హరీశ్ రావు
- ఇస్నాపూర్ మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారం

**పటాన్ చెరు, ఫిబ్రవరి 6, వార్త వేదిక సూర్య :** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గంలోని ఇస్నాపూర్ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మహిళలతో రాష్ట్ర మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీ`రు హరీష్ రావు ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళలతో ప్రభుత్వ పనితీరును ఎండగడుతూ ప్రజలను చైతన్య పరిచారు. మునిసిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్కటి నెరవేర్చలేదని, ఫించన్లు సక్రమంగా ఇవ్వటం లేదని దుయ్యబట్టారు. కేసీ



ఆర్ హయాంలో తాగునీటికి, విద్యుత్ కు కొరతే లేదని, రేవంత్ రెడ్డి అడుగుపెట్టిన తర్వాత కరెంట్ కష్టా లు, నీటి యుద్దాలు తప్పటం లేదన్నారు.కేసీఆర్ కంటే మంచిగా పనిచేసి పేరుతెచ్చుకుంటే రేవంత్ రెడ్డిని మెచ్చుకుంటామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఈ రెండేళ్లు నరకమే చూస్తున్నామని అన్నారు. కరోనా వంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చినా ప్రజలను కాపాడుకున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఉన్న సంక్షేమ పథకాలు బంద్ పెట్టడం తప్ప చేసిందేమిలేదని అన్నారు.సిగాచి పరిశ్రమలో జరిగిన అగ్ని ప్రమాదంలో చనిపోయిన 54 మంది కార్మికులకు ఇప్పటి వరకు నష్టపరిహారం ఇవ్వలేదని,మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు ఇస్తానన్న రేవంత్ రెడ్డి కార్మికులను మోసం చేశాడని ఆరోపించారు. సిగాచి బాధితులకు ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి కోటి రూపాయల పరిహారం ఇస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. దోకా చేసుడు, జూటా మాట్లాడటం రేవంత్ రెడ్డికి అలవాటేనని ఎద్దేవ చేశారు. ప్రజలను ద్రోహం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, బిజెపిలను ఓటర్లు నమ్మొద్దని హితవుపలికారు.

# రేవంత్ ట్రాప్‌లో పడొద్దు

**మొదటి పేజీ తరువాయి**

చిమ్ముతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఇది కేవలం ఒక వ్యక్తి మీద జరుగుతున్న దాడి కాదని, తెలంగాణ ఉద్యమ చరిత్ర మీద జరుగుతున్న దాడి అని ఆయన అభివర్ణించారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా చర్చ జరగాల్సింది వార్డుల్లోని మౌలిక వసతులు, రోడ్లు, డ్రైనేజీ, ఇంటింటికీ అందాల్సిన పథకాల మీదనే కానీ, రేవంత్ రెడ్డి తన బూతు పురాణంతో అసలు చర్చను పక్కదోవ పట్టిస్తున్నారని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి 'తిట్ల ట్రాప్'లో పార్టీ శ్రేణులు ఎవరూ పడకూడదని ఆయన హెచ్చరించారు. ప్రజల కన్నీటిని తుడిచే దిశగా బీఆర్ఎస్ పార్టీ పోరాటం సాగాలని, అబద్ధపు ఆరు గ్యారంటీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఎరువుల కోసం క్యూ లైన్లలో రైతులు పడుతున్న పాట్లు, రైతు భరోసా అందక ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల కోరల్లో చిక్కుకున్న అన్నదాతల కష్టాల గురించి గొంతెత్తాలని సూచించారు. అలాగే ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక చదువులు ఆగిపోతున్న బిడ్డల వేదనకు, గురుకులాల్లో విషాహారం తిని అల్లాడిపోతున్న పసి ప్రాణాలకు రేవంత్ రెడ్డే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. వీటన్నింటిపై ఆయన్ని గల్లా పట్టి అడగాలని పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం ఆఫీసుల చుట్టూ తిరుగుతున్న వృద్ధులు, డీఏలు, పీఆర్సీ లేక నలిగిపోతున్న ప్రభుత్వ ఉద్యోగుల పక్షాన నిలబడాలని పార్టీ నేతలకు కేటీఆర్ కోరారు. సింగరేణి బొగ్గు స్కామ్, విద్యుత్ కుంభకోణాల వెనుక ఉన్న అసలు దొంగలెవరో ప్రతి ఇంటికీ వెళ్లి వివరించాలని, తెలంగాణ నీటి వాటాను పక్క రాష్ట్రాలకు ధారాదత్తం చేస్తున్న రేవంత్ రెడ్డి ద్రోహాన్ని ఎండగట్టాలని పిలుపునిచ్చారు.

ప్రజల తీర్పే కేసీఆర్‌కి ఇచ్చే అసలైన గౌరవమని, పదేళ్ల ఉజ్వల ప్రగతి తర్వాత ఈ రెండేళ్లలో తెలంగాణ అనుభవిస్తున్న ఈ దుర్గతికి కారణాలను ప్రజల ముందుకు బలంగా తీసుకెళ్లాలని ఆయన సూచించారు.చివరగా, తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ ఒక ధ్రువతార అని, ఆయన కీర్తి నిరంతరం వెలుగులీనుతూనే ఉంటుందని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణకు ఇది ఒక గ్రహణ కాలమని, రేవంత్ అనే రాహువు నుంచి రాష్ట్రాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి బిడ్డపై ఉందని గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి అసమర్థ పాలనపై మున్సిపల్ ఎన్నికల్లో ప్రశ్నలను పిడుగుల్లా కురిపించాలని, ప్రజాస్వామ్యాన్ని కంటికి రెప్పలా కాపాడుకుందామని ఆయన పిలుపునిచ్చారు.

# మీకు చేతకకాపోతే చెప్పండి

## స్పీకర్ కు సుప్రీం ఫైనల్ వార్నింగ్.. మూడు వారాల్లోగా నిర్ణయం తీసుకోవాలని ఆదేశం

**న్యూఢిల్లీ ఫిబ్రవరి 6:** ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలన్న పిటిషన్‌పై తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు సుప్రీంకోర్టు చివరి అవకాశమిచ్చింది. ఈ అంశంపై మూడు వారాల్లోగా నిర్ణయం తీసుకోవాలని స్పష్టమైన గడువు విధించింది. నిర్ణీత గడువులోగా నిర్ణయం ప్రకటించకపోతే కోర్టు ధిక్కరణగా పరిగణించాల్సి ఉంటుందని తీవ్రంగా హెచ్చరించింది.



పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టీన్ జార్జ్‌ల ధర్మాసనం ఇవాళ విచారణ జరిపింది. అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవడంలో ఇప్పటికే స్పీకర్‌కు చాలా సమయం ఇచ్చామని గత విచారణలో వ్యాఖ్యానించిన కోర్టు, ఈసారి మరింత కఠినంగా వ్యవహరించింది.విచారణ సందర్భంగా ప్రభుత్వం తరపున న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ ఇప్పటికే విచారణ జరుపుతున్నారని కోర్టుకు తెలిపారు. ఒక ఎమ్మెల్యే పిటిషన్‌పై విచారణ పూర్తయిందని, మరో ఇద్దరిపై ప్రక్రియ కొనసాగుతోందని వివరించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నిర్ణయం తీసుకోవడానికి మరింత సమయం కావాలని ఆయన కోరారు.ప్రభుత్వ న్యాయవాది అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం, తుది అవకాశంగా మూడు వారాల గడువు మంజూరు చేసింది. ఈ గడువు తర్వాత తదుపరి విచారణ జరుపుతామని పేర్కొంటూ, కేసును మూడు వారాలకు వాయిదా వేసింది.

# రేవంత్.. నా నోరు నొక్కేస్తున్నారు

**జగిత్యాల, ఫిబ్రవరి 6, వార్త వేదిక సూర్య :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు, పార్టీ మారిన ఎమ్మెల్యేలను రాళ్లతో కొట్టమని చెప్పారని, కానీ ఇప్పుడు నేను ఓట్లతో కొడదామని చెబుతున్నానని కాంగ్రెస్ పార్టీ జగిత్యాల సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి అన్నారు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసిన సంజయ్ కుమార్ ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వార్తలు వచ్చాయి. అయితే తాను అధికార పార్టీలో చేరలేదని, అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నానని వివరణ ఇచ్చారు. నాటి నుంచి జీవన్ రెడ్డి అలక బూనారు.జగిత్యాల మున్సిపల్ ఎన్నికల్లోనూ సంజయ్ వర్గానికి ముప్పై సీట్లు, తన వర్గానికి 20 సీట్లు మాత్రమే ఇచ్చారని జీవన్ రెడ్డి ఆరోపించారు. ఈ క్రమంలో జీవన్ రెడ్డి వర్గానికి చెందిన పలువురు నాయకులు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారు. వారి తరపున ఆయన ప్రచారం నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తాను బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ నిన్న చెప్పారని, అలాంటప్పుడు ఆయన అదే పార్టీలో ఉండాలని, కాంగ్రెస్‌లోకి ఎందుకు వచ్చారని ప్రశ్నించారు. ఎమ్మెల్యే, ఆయన పార్టీని చక్కదిద్దుకోవాలి తప్ప తన పార్టీలో చిచ్చు పెట్టవద్దని సూచించారు. ఇన్నాళ్లు తాను పార్టీ జెండాను మోస్తే ఇప్పుడు వచ్చి ఆయన తన్నుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పుడు నా గొంతు కోద్దామని చూస్తున్నారని, తన గొంతు కోయాలంటే తన కార్యకర్తలను దాటి రావాలని అన్నారు. జీవితం అయిపోయే ముందు తనకు దుఃఖం తెప్పించారని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే రేవంత్ రెడ్డి రాళ్లతో కొట్టమని చెప్పినప్పటికీ మనం ఓటు అనే ఆయుధంతో కొడదామని అన్నారు. చేయి గుర్తును తన్నుకుపోయారని అన్నారు.

# బీఆర్ఎస్ బీసి వ్యతిరేక పార్టీ

## రిజర్వేషన్లకు వ్యతిరేకంగా కోర్టులో పిటిషన్ వేసిన వ్యక్తికి టికెట్ ఇచ్చారు

## ఈ నెల 12న హైదరాబాద్ లో ఉద్యమకారుల ఆత్మగౌరవ సభ

## జాగృతి అధ్యక్షురాలు కవిత



**హైదరాబాద్, ఫిబ్రవరి 6 వార్త వేదిక సూర్య :** బీఆర్ఎస్‌పై కవిత మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ పార్టీ బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకమని అధికారికంగా ప్రకటించారని అభిప్రాయపడ్డారు. బీసీ రిజర్వేషన్లు వ్యతిరేకిస్తూ పోరాటం చేస్తున్న వారి నోటి కాడ ముద్ద లాక్కున్న బుట్టం గారి మాధవ రెడ్డికి టికెట్ ఇవ్వడంతో స్పష్టమైందన్నారు. ఆయనకు మున్సిపల్ ఎన్నికల బరిలో నిలబెట్టి తాము బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకమని బీఆర్ఎస్ రాజముద్ర వేసి చెప్పిందన్నారు. అలా కాదనుకుంటే ఆ పార్టీ ప్రజలకు వివరణ ఇవ్వాల్సిన బాధ్యత ఉందని డిమాండ్ చేశారు. తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కీలక విషయాలు వెల్లడించారు. బీసీలకు విద్య, ఉపాధి, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్ల కోసం జాగృతి సహా బీసీ సంఘాలన్నీ పోరాటం చేస్తున్నాయని గుర్తు చేశారు. ఎన్నో రోజులు పోరాటం చేసి, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి 42 శాతం రిజర్వేషన్ల బిల్లు వచ్చేలా చేశామని వివరించారు. కానీ బుట్టంగారి మాధవ్ రెడ్డి సహా మరొక వ్యక్తి దీనిపై పిటిషన్ వేశారని గుర్తు చేశారు. అలాంటి వ్యక్తికి ఇప్పుడు బీఆర్ఎస్ టికెట్ ఇచ్చిందని మండిపడ్డారు. అంటే ఈ కేసును బీఆర్ఎస్ వేయించిందా? బీసీల రిజర్వేషన్లకు బీఆర్ఎస్ వ్యతిరేకమా? అని ప్రశ్నించారు. ఈ మాధవ్ రెడ్డి అనే వ్యక్తి హరీష్ రావుకి చాలా దగ్గర వ్యక్తి అని తెలిపారు. హరీష్ రావు పర్సనల్ లాయర్ ఈ కేసు వేయించారని ఆరోపించారు. అప్పుడు దీని వెనుక ఉన్నది హరీష్ మాత్రమే అని విమర్శించారు. కానీ ఇప్పుడు బీఆర్ఎస్ ఆయనకు టికెట్ ఇవ్వటం కారణంగా దీని వెనుక బీఆర్ఎస్ మొత్తం ఉన్నట్లు అర్థమవుతోందన్నారు. తెలంగాణలో 56 శాతం ఉన్న బీసీల నోటికాడి బుక్క గుంజుకునే ప్రయత్నం చేసిన వ్యక్తికి టికెట్ ఎలా ఇస్తారని నిలదీశారు. బీఆర్ఎస్ అసలు బీసీల విషయంలో చిత్తశుద్ధితో లేదని ధ్వజమెత్తారు కవిత. పార్టీ పరంగా కూడా వాళ్లు మీటింగ్ పెట్టలేదన్నారు. బీసీ ప్రజాప్రతినిధుల ఫోరమ్ పేరుతో మాత్రమే మీటింగ్‌లు పెట్టారని తెలిపారు. జనగణనన విషయంలో కూడా ముందు కన్ఫ్యూజ్ చేశారని, తర్వాత మళ్లీ జనగణన చేయాలంటూ డిమాండ్ చేశారన్నారు. బీసీల రిజర్వేషన్ల విషయంలో అంతా రోడ్లపైకి వస్తే కానీ వాళ్ల మీటింగ్ లు కార్యరూపం దాల్చలేదని వివరించారు. అందుకే బీసీలంతా కూడా బీఆర్ఎస్ పార్టీ వైఖరిని గమనించాలని కవిత విజ్ఞప్తి చేశారు. బుట్టంగారి మాధవ్ రెడ్డిని నాయకుడిని చేసింది జాగృతియేనని తెలిపారు. హరీష్ రావు ఆయనను తప్పుదోవ పట్టించి కేసు వేయించారని ఆరోపించారు. బీఆర్ఎస్ పరిస్థితి ఇలా ఉంటే కాంగ్రెస్ పార్టీ కూడా తక్కువ తినలేదని చెప్పుకొచ్చారు కవిత. బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచిన వారికి మునిసిపల్ ఎన్నికలకు ఇన్‌ఛార్జులు నియమించారని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే అరికపూడి గాంధీని నిజామాబాద్ కాంగ్రెస్ ఇంఛార్జ్ గా చేస్తే, ప్రకాశ్ గౌడ్, తెల్లం వెంకట్ రావును కూడా తమ పార్టీ ఇన్‌ఛార్జుల జాబితాలో చోటు కల్పించారని అన్నారు. వీళ్లంతా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలని స్పీకర్ ప్రకటిస్తే ఇప్పుడు కాంగ్రెస్ మాత్రం అందుకు భిన్నంగా నవ్విపోదురుగాక నాకేటీ సిగ్గు అన్నట్లుగా ఎన్నికల బాధ్యతలు అప్పగించిందని మండిపడ్డారు. ఇప్పటి వరకు పాలన చూసిన ప్రజలంతా తమతో కలిసి వస్తున్నారని కవిత అన్నారు. అందులో భాగంగానే మున్సిపల్ ఎన్నికల్లో జాగృతి తరపున సింహం గుర్తుపై కొందరు పోటీ చేస్తున్నారని వెల్లడించారు. ప్రశ్నించే తమలాంటి వాళ్లతోపాటు సీపీఎం, న్యూ డెమాక్రసీ, స్వతంత్ర అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరుతున్నారని వివరించారు. తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సభను ఈ నెల 12 న నిర్వహిస్తున్నామని, ఈ సభకు ఉద్యమకారులు, అమరుల కుటుంబ సభ్యులు, తెలంగాణ వాదులు హాజరుకావాలని ఆహ్వానించారు.

### 12న ఉద్యమకారుల ఆత్మగౌరవ సభ

తెలంగాణ చరిత్రలో మాజీ సిఎం కెసిఆర్ కు ఒక పుస్తకమే ఉంటుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత తెలిపారు. కెసిఆర్ చరిత్రను ఎవరూ చెరిపేయలేరని అన్నారు. హైదరాబాద్ లో జాగృతి ఆధ్వర్యంలో ఈ నెల 12న ఉద్యమకారుల ఆత్మగౌరవ సభ నిర్వహించనున్నామని తెలియజేశారు. కెసిఆర్ ను రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం సిఎం రేవంత్ రెడ్డికి లేదని, కెసిఆర్ ను రాజకీయంగా ఎదుర్కోలేకనే రేవంత్ రెడ్డి తిడుతున్నారని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ సీరియల్ ఎప్పుడు పూర్తవుతుందో ప్రభుత్వం చెప్పాలని.. చిన్నచేప డిఎస్పి ప్రణీత్ రావుపై చర్యలు తీసుకున్నారని మండిపడ్డారు. పార్టీ ఏర్పాటు ప్రక్రియ 3 నెలల్లో పూర్తయ్యే అవకాశం ఉందని తెలియజేశారు. పార్టీ ఆవిర్భావానికి మంచి ముహూర్తం కోసం చూస్తున్నామన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రచారం అంత యాక్టివ్ గా లేదని, మున్సిపల్ ఎన్నికల గ్రౌండ్ లో బిఆర్ఎస్ నేతలు ఎవరూ లేరని చెప్పారు. బిఆర్ఎస్ పార్టీ ఇలాగే ఉంటే.. అధికారపార్టీ లడ్డూలా తన్నుకుపోతుందని, బిసి రిజర్వేషన్లపై బిఆర్ఎస్ తన విధానాన్ని స్పష్టంగా చెప్పలేదని కవిత అన్నారు.

# ఆటో డ్రైవర్ గా మారిన మంత్రి పొన్నం

**హుస్నాబాద్, ఫిబ్రవరి 6 వార్త వేదిక సూర్య :** హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రచారం రోజురోజుకీ మరింత ఊపందుకుంది.ప్రజల మధ్యకే వెళ్లి, వినూత్న శైలిలో ప్రచారం నిర్వహిస్తూ రాజకీయంగా కొత్త చర్చకు తెరలేపారు మంత్రి పొన్నం ప్రభాకర్.అధికార హోదాను పక్కనబెట్టి స్వయంగా ఆటో డ్రైవర్గా మారి ప్రచారం



చేయడం ఇప్పుడు హుస్నాబాద్లో హాట్ టాపిక్గా మారింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలనే లక్ష్యంతో చేసిన ఈ ప్రచారం పార్టీ శ్రేణులు, కార్యకర్తల్లో అపూర్వ ఉత్సాహాన్ని నింపుతోంది.పెద్దమ్మ ఆలయం నుంచి ఎల్లమ్మ ఆలయం వరకు హుస్నాబాద్ వీధుల్లో వినూత్న ఎన్నికల ప్రచారం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా స్వయంగా ఆటో నడిపారు మంత్రి పొన్నం ప్రభాకర్.

ప్రజలతో నేరుగా పలకరిస్తూ ఇంటి ఇంటికీ కాంగ్రెస్ సందేశాన్ని తీసుకెళ్లారు. ప్రచారంలో భాగంగా స్థానిక సమస్యలను తెలుసుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు మంత్రి పొన్నం ప్రభాకర్.మంత్రి ఆటో నడపడం చూసిన




# పెండింగ్‌లోని 100 అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలి

## డీసీ సురేందర్ రెడ్డి, ఎస్ఈ నరేందర్ గౌడ్‌లకు మాజీ కార్పొరేటర్ సాగర్ గౌడ్ వినతి

**మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 6 ( వార్త వేదిక సూర్య ):** రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని బీజేఎంసీ– జీహెచ్ఎంసీలో విలీనం కాకముందు మంజూరై, ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సుమారు 100కు పైగా అభివృద్ధి పనులను తక్షణమే ప్రారంభించాలని మాజీ కార్పొరేటర్ బి. సాగర్ గౌడ్ అధికారులను కోరారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సూచనల మేరకు శుక్రవారం ఆయన డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి, సూపరింటెండింగ్ ఇంజనీర్ నరేందర్ గౌడ్ ను కలిసి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అనుమతులు లభించినప్పటికీ నిధుల విడుదల లేదా ఇతర సాంకేతిక కారణాల వల్ల పనులు ఆగిపోవడం వల్ల ప్రజలు మౌలి క సదుపాయాల పరంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా డ్రైనేజీ, సిసి రోడ్లు, తాగునీటి వంటి అత్యవసర పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. పెండింగ్ పనులపై ప్రత్యేక దృష్టి సారించి, పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ వేగంగా పూర్తి చేయాల్సిన అవసరం ఉంద న్నారు. దీనిపై అధికారులు సానుకూలంగా స్పందిస్తూ.. సంబంధిత విభాగాలతో సమన్వయం చేసుకొని పెండింగ్ పనులన్నింటినీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా సాగర్ గౌడ్ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు





# ప్రజా సమస్యల పరిష్కారంలో పాలకవర్గం వైఫల్యం

- మణికొండ మున్సిపాలిటీపై ప్రజల గగ్గోలు..
- రంగంలోకి బీఆర్ఎస్ నాయకులు
- ఇంటి నంబర్లు లేవు.. పన్నులు వసూలు చేయరు
- ప్రభుత్వ ఖజానాకు గండి



**మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 6 ( వార్త వేదిక సూర్య ) :**మణికొండ మున్సిపాలిటీ పాలక వర్గం ఐదేళ్ల పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదని, స్థానిక సమస్యలను గాలికొదిలేసి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని స్థానిక ప్రజలు, బిఆర్ఎస్ నాయకులు మండిపడుతున్నారు. శుక్రవారం పుప్పాలగూడ, బాలాజీ నగర్ పరిధిలోని పెండింగ్ సమస్యలపై బిఆర్ఎస్ నాయకులు జోనల్ అధికారులను కలిసి వినతి పత్రం అందజేశారు.పుప్పాలగూడ గ్రామ పంచాయతీ కాలంలో బలహీన వర్గాలకు కేటాయించిన 60 గజాల స్థలాలు, రాజీవ్ గృహకల్ప నివాసాలకు ఇప్పటి వరకు ఇంటి నంబర్లు కేటాయించకపోవడంపై నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనివల్ల నివాసితులు ఇబ్బందులు పడటమే కాకుండా, ఆస్తి పన్ను వసూలు కాక ప్రభుత్వ ఖజానాకు భారీగా నష్టం వాటిల్లుతోందని బిఆర్ఎస్ నాయకులు ధ్వజమెత్తారు. ఏ ప్రాతిపదికన నిధులు ఖర్చు చేస్తున్నారో బహిర్గతం చేయాలని వారు డిమాండ్ చేశారు. బాలాజీ నగర్ పరిధిలోని పీవీ నరసింహారావు పార్కులో పర్యవేక్షణ లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్కుల్లో ఆట పరికరాలను అసంపూర్తిగా అమర్చడం వల్ల ఆడుకోవడానికి వెళ్తున్న చిన్నారులు గాయాలపాలవుతున్నారని నాయకులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పార్కులను శుభ్రం చేసి, ప్లాంటేషన్ ద్వారా సుందరీకరణ చేపట్టాలని కోరారు. మున్సిపాలిటీలో విలీనం తర్వాత ఏ పనికి ఏ అధికారిని కలవాలో తెలియక ప్రజలు బెంబేలెత్తుతున్నారని, నాయకుల జోక్యంతో సమస్యలను జోనల్ అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నామని తెలిపారు. ఈ మేరకు శేరిలింగంపల్లి జోనల్ అధికారి హేమంత్ బోర్ఖడే అందుబాటులో లేకపోవడంతో, నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డిని కలిసి సమస్యలను విపులీకరించారు. దీనిపై డిప్యూటీ కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ.. సమస్యల పరిష్కారానికి తక్షణమే కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, అందే లక్ష్మణ్ రావు, రూపా రెడ్డి, యాలాల కిరణ్, సుమనళిని, భాను చందర్, శ్రీధర్, బాబు రావు, చెరుకూరి బాలాజీ, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కళ్యాణి లక్ష్మితో పేదలకు ప్రయోజనం

## సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

**సికింద్రాబాద్, ఫిబ్రవరి 06(వార్త వేదిక సూర్య):**ప్రతి ఇంటికి వివిధ సంక్షేమ పథకాలను చేర్చిన ఘనత తెలంగాణ తొలి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వానికి దక్కిందని మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ అన్నారు. శుక్రవారం మధుర్ నగర్ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన కళ్యాణి లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై నియోజకవర్గానికి సంబంధించిన 152 మంది లబ్ధిదారులకు చెక్కులు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కళ్యాణి లక్ష్మి తో పేద ప్రజలకు ప్రయోజనం కలిగించే కార్యక్రమలకు ప్రాముఖ్యతను కల్పించమని పేర్కొన్నారు. పెదలకు వివాహాలు భారంగా మారకుండా ఏర్పాట్లు జరిపామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కంది శైలజ శ్రీకాంత్, డాక్టర్ హేమ సామల, రాసూరి సునిత, లింగాని లక్ష్మీ ప్రసన్న శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభాకర్ యాదవ్‌ను గెలిపించాలి : సందీప్ ముదిరాజ్

## యాంకపల్లిలో బీజేపీ ఎన్నికల ప్రచారం

**మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 06 ( వార్త వేదిక సూర్య ) :**మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు (యాంకపల్లి గ్రామం) బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థి శ్రీ ప్రభాకర్ యాదవ్ విజయానికి మద్దతుగా శుక్రవారం రాజేంద్రనగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ముమ్మర ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన ఇంటింటికీ తిరుగుతూ 'కమలం' గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా సందీప్ ముదిరాజ్ మాట్లాడుతూ.. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరుతున్నాయని, స్థానిక సంస్థల్లో బీజేపీ గెలిస్తేనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రభాకర్ యాదవ్ స్థానిక సమస్యల పట్ల అవగాహన ఉన్న వ్యక్తి అని, ఆయనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా సందీప్ ముదిరాజ్ మాట్లాడుతూ.. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరుతున్నాయని, స్థానిక సంస్థల్లో బీజేపీ గెలిస్తేనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రభాకర్ యాదవ్ స్థానిక సమస్యల పట్ల అవగాహన ఉన్న వ్యక్తి అని, ఆయనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సోల్కర్ రెడ్డి, వనిత రెడ్డి, బండారి బాలకృష్ణ, జనరల్ సెక్రటరీ రాజశేఖర్ రెడ్డి, మల్లేష్ చారి, శ్రీనివాస్ రెడ్డి, అంబికా, పద్మావతి, శివ, సుధాకర్ రెడ్డి, భాషా మరియు ఇతర పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలి

- ఫిబ్రవరి 12 సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి : ఏఐటీయూసీ
- హైదర్‌గూడలో గోడపత్రికల విడుదల

**మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 06 ( వార్త వేదిక సూర్య ) :** కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలు దేశంలోని శ్రామిక వర్గంతో పాటు సామాన్య ప్రజల మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నాయని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు ఆందోళన వ్యక్తం చేశారు. "మోడీ హటావో – దేశ్‌ను బచావో" అనే నినాదంతో ఐక్యంగా పోరాడకపోతే భవిష్యత్ తరాలకు మనుగడ ఉండదని ఆయన హెచ్చరించారు.శుక్రవారం రాజేంద్రనగర్ మండల పరిధిలోని హైదర్‌గూడలో, మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి పానుగంటి పర్వతాలు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకురావడం కార్మికుల హక్కులను నిర్వీర్యం చేయడమేనని విమర్శించారు. కార్పొరేట్ పెట్టుబడిదారుల దోపిడీకి అనుకూలంగా కేంద్రం నిర్ణయాలు తీసుకుంటోందని, అందుకే అఖిల భారత కార్మిక సంఘాలు ఈ సమ్మెకు పిలుపునిచ్చాయని తెలిపారు. దేశంలో నిరుద్యోగ సమస్య రోజురోజుకూ పెరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, పైగా కొత్త విద్యుత్ చట్టాల ద్వారా వినియోగదారులపై అదనపు భారం మోపుతోందని మండిపడ్డారు. వ్యవసాయ నల్ల చట్టాలతో రైతులను ఇబ్బంది పెట్టిన కేంద్రం, ఇప్పుడు కార్మిక రంగాన్ని లక్ష్యంగా చేసుకుందని ధ్వజమెత్తారు.జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 'సమాన పనికి సమాన వేతనం' అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నప్పటికీ, అధికారులు వాటిని బేఖాతరు చేస్తున్నారని విమర్శించారు. మున్సిపల్ రంగంలో పేరుకుపోయిన సమస్యల పరిష్కారానికి రాబోయే రోజుల్లో ఆందోళనలు ఉధృతం చేస్తామని తెలిపారు. ఫిబ్రవరి 12న జరిగే సమ్మెలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కె. చందు యాదవ్, అత్తాపూర్ సర్కిల్ శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్లు చంద్రయ్య, వినయ్, శంకరయ్య, హరి, కృష్ణ, సురేష్, అశోక్ మరియు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.



# రామాయంపేట్ లో బీజేపీ దూకుడు

## ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 06 ( వార్త వేదిక సూర్య ) :** మెదక్ జిల్లా రామాయంపేట్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి రామాయంపేట్ ఇంచార్జ్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రామాయంపేట్ పట్టణంలోని పలు వార్డుల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థులతో కలిసి ఆయన డోర్ టు డోర్ క్యాంపెయిన్ (ఇంటింటి ప్రచారం) నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ, ఎంపీ రఘునందన్ రావు సహకారంతో రామాయంపేట్ మున్సిపాలిటీకి అత్యధిక నిధులు కేటాయించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలోని నాలుగు పురపాలక సంస్థలపై బీజేపీ జెండా ఎగరేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. దేశంలో కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రధాని గౌరవనీయులు నరేంద్ర మోదీ నాయకత్వంలో అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని, బీజేపీని గెలిపిస్తే అభివృద్ధికి పూర్తి సహకారం అందుతుందని ఆయన పేర్కొన్నారు.అలాగే కేంద్ర ప్రభుత్వ పేదల సంక్షేమ పథకాలను ఇంటింటికి చేరవేసి అర్హులైన పేద ప్రజలు లబ్ధి పొందేలా వివరించాలని కార్యకర్తలకు సూచించారు. చివరగా రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ పార్టీకి అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు



# అంబర్ నగర్ బస్తీ జనరల్ సెక్రెటరీగా సాయి నామినేషన్

**సికింద్రాబాద్, ఫిబ్రవరి 6(వార్త వేదిక సూర్య)**ఈ నెల 22వ తేదీన జరగబోయే బస్తీ ఎన్నికల్లో భాగంగా అంబర్ నగర్ బస్తీ ఎన్నికల్లో భాగంగా బౌద్ధనగర్ డివిజన్ బాల్వాడి పాఠశాలలో బస్తీ జనరల్ సెక్రెటరీ గా సాయి గంగపుత్ర నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఆయనా మాట్లాడుతూ. మీ యొక్క అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించగలరని మనవి చేశారు.



# అభివృద్ధి విషయంలో వెనుకడుగువేయను

## కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్

**సికింద్రాబాద్, ఫిబ్రవరి 6(వార్త వేదిక సూర్య)**అభివృద్ధి విషయంలో వెనుకడుగువేయనని మోండా మార్కెట్ డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ అన్నారు. శుక్రవారం ఆదాయ నగర్ ఆర్చ్, మోండా మార్కెట్ లో నూతనంగా నిర్మించిన యుజిడి పైప్ లైన్ పనులను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... బీజేపీ పార్టీ తోనే అభివృద్ధి పనులు సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రామకృష్ణ, దాయరాం, మనోజ్ రావల్, డివిజన్ అధ్యక్షులు జితూగుప్తా, ప్రశాంత్ జైన్, గణేష్, కలి చరణ్, విశాల్, రాహుల్, సాయి, రఘు, హరి, నర్సింగ్, మహిళ నాయకురాలు సంగీత, మాధవి తదితరులు పాల్గొన్నారు.



# పరిగి మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో 'కొండ'

**వికారాబాద్, ఫిబ్రవరి 6 ( వార్త వేదిక సూర్య ) :** మున్సిపాలిటీ ఎన్నికల్లో మూడు పార్టీలు ఎంఐఎం కాంగ్రెస్ బిఆర్ఎస్ ఒకటయ్యాయని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఆరోపంచారు. వికారాబాద్ జిల్లా పరిగి మున్సిపాలిటీలో కౌన్సిలర్ అభ్యర్థుల ప్రచారంలో పాల్గొన్నారు ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి. గడపగడప తిరుగుతూ తమ పార్టీకి చెందిన అభ్యర్థులకు ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంను రాష్ట్ర ముఖ్యమంత్రిని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి పరిగికి నిధులు వచ్చి ఆదుకోవాలి కానీ విరుద్ధంగా ఉంది . పరిగి నుంచే పన్నులు కట్టిన నిధులను ప్రభుత్వం వసూలు చేసుకుంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులే మున్సిపల్ అభివృద్ధికి తోడ్పడుతున్నాయని అన్నారు.

మేము ఇచ్చిన నిధులే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినట్లుగా తీసుకు వస్తున్నట్లుగా కాంగ్రెస్ నాయకులు చెప్పుకుంటున్నారు. ఎల్ఈడి లైట్ల నుంచి మొదలుకుంటే తినే బియ్యం వరకు కూడా కేంద్ర ప్రభుత్వం మోడీ ప్రభుత్వం ఇస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి గారు అన్నారు నన్ను కోసిన నా దగ్గర డబ్బులు లేవని అన్నారు అది నిజమే కండ్లకు కనబడుతుందన్నారు. ఇంటి టాక్స్ వసూలు, ట్రేడ్ లైసెన్సుల వసూలు మునిసిపాలిటీలో 2.5 కోట్ల రూపాయలు వసూలు చేసింది అన్నారు. దానితోపాటు కేంద్ర నిధులతో మున్సిపాలిటీలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. బిజెపి గెలిస్తే ప్రతి కౌన్సిలర్ అభ్యర్థికి రూ. 10 లక్షల కేటాయిస్తానన్నారు. మున్సిపల్ చైర్మన్ గా జెండా ఎగరవేస్తే 100 కోట్ల రూపాయలు పరిగి మునిసిపల్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి తెచ్చి కృషి చేస్తానన్నారు.

# భార్యకోసం ప్రచారం చేస్తున్న ప్రభుత్వ వైద్యుడు

**జనగామ, ఫిబ్రవరి 6, వార్త వేదిక సూర్య :** మున్సిపల్ ఎన్నికలలో బీజేపీ పార్టీ అభ్యర్థికి మద్దతు తెలుపుతూ ప్రచారంలో ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొంటున్నారు. స్థానిక 16వ వార్డు బీజేపీ అభ్యర్థి మాచర్ల స్వరూపకు జనగామ జిల్లా ఆసుపత్రి ప్రధాన వైద్యుడు మాచర్ల బిక్షపతి మద్దతునిస్తూ ప్రచారంలో తిరుగుతున్నారు. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ఒక పార్టీకి మద్దతునిస్తూ ప్రభుత్వ ఉద్యోగి ప్రచారంలో పాల్గొనడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆ ప్రభుత్వ వైద్యుని భార్య మాచర్ల స్వరూప 16వ వార్డులో బీజేపీ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తుండగా తనను గెలిపిస్తే ఉచిత వైద్య చికిత్స అందిస్తామని తాయిలాలు ప్రకటిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారని ఆరోపణ. ఎన్నికల నిబంధనలను ఉల్లంగించి ప్రచారంలో పాల్గొంటున్న ఆ ఉద్యోగిని వెంటనే విధుల నుండి తొలగించాలని ప్రత్యర్థి పార్టీల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు రహస్య ఒప్పందం : మంత్రి శ్రీధర్ బాబు

**వికారాబాద్, ఫిబ్రవరి 6 ( వార్త వేదిక సూర్య ) :** తాండూరులో మంత్రి శ్రీధర్ బాబు హాట్ కామెంట్స్ చేసారు. బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు రహస్య ఒప్పందాలు చేసుకున్నాయి. మున్సిపల్ ఎన్నికల్లో ఒకరికి చైర్మన్ మరొకరికి వైస్ చైర్మన్ పదవులు అంటూ ఒప్పందం కుదుర్చుకున్నాయని ఆరోపించారు. పార్లమెంట్లో ఎన్నికల్లో కూడా టిఆర్ఎస్ బిజెపి పార్టీలు కలిసి చీకటి ఒప్పందాన్ని కుదుర్చుకొని కాంగ్రెస్ పార్టీని ఓడించాయి. తాండూర్ ప్రాంతానికి దగా చేసింది బిఆర్ఎస్ పార్టీ . మున్సిపాలిటీలోని 36 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించి చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకోబోతుంది. రానున్న రోజుల్లో తాండూర్ మరింత అభివృద్ధి చెందుతుందని జిల్లా ఇన్చార్య మంత్రిగా మాట ఇస్తున్నానని అన్నారు.



# 102 ను సద్వినియోగం చేసుకోవాలి

## గర్భిణీలు ప్రతినెల చెకప్‌కు తప్పనిసరి
## తల్లి బిడ్డ క్షేమం కోసం ప్రారంభించాం
## వైద్యాధికారి డాక్టర్ హేమంత్ కుమార్

**మోత్కూరు, ఫిబ్రవరి 06 (వార్తా వేదిక సూర్య ) :** మోత్కూరు , గుండాల అడ్డగూడూరు మండలాల ప్రజలు 102 సర్వీసులను ఉపయోగించుకోవాలని మోత్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ హేమంత్ కుమార్ కోరారు. శుక్రవారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ గర్భిణీలు ప్రతినెల చెకప్ కు తప్పనిసరిగా 102 సర్వీసులు ఉపయోగించుకునేలా ఆశా వర్కర్లు పనిచేయాలన్నారు అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవానంతరం తల్లి బిడ్డను సురక్షితంగా ఇంటికి తీసుకువెళ్లే సౌకర్యం కూడా ఈ 102 సర్వీస్ ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వం పేద ప్రజల కోసం , రవాణా సౌకర్యాలు లేని కొన్ని గ్రామాలను దృష్టిలో ఉంచుకొని ఈ సర్వీసును ప్రారంభించినట్లు తెలిపారు. తల్లి బిడ్డ క్షేమం కోసం కేటాయించిన ఈ 102 సర్వీసును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.




ఎన్నికల విధుల్లో సక్రమంగా నిర్వహించకుంటే

# కఠిన చర్యలు

## జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు




**మోత్కూరు, ఫిబ్రవరి 06 ( వార్త వేదిక సూర్య ) :** ఎన్నికల నియమాలను నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా అదనపు కలెక్టర్ బాస్కరరావు హెచ్చరించారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా శుక్రవారం నాడు మోత్కూరు మండల పరిషత్ కార్యాలయంలో ప్రిసైడింగ్ అధికారులు,,అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల విధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కరరావు ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు అవసరమైన సూచనలు, బాధ్యతలు, అనుసరించాల్సిన సాంకేతిక అంశాలను వివరిస్తూ అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలను చేశారు..

ఎన్నికల విధి, విధానాలపై, అధికారులకు సమగ్ర అవగాహన ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అలసత్వం వహించరాదన్నారు.. ఇతర మున్సిపల్ కేంద్రాలలో ఓటు హక్కు ఉండే ప్రభుత్వ ఉద్యోగులు ఈ నెల 8, 9 తేదీలలో పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చని తెలిపారు. పోలింగ్ మెటీరియల్ తీసుకునే సమయంలో అధికారులు ఓటర్ జాబితా, బ్యాలెట్ పత్రాలను క్షుణ్ణంగా సరిచూసుకోవాలని ఆయన ఆదేశించారు.

మున్సిపల్ సిబ్బంది ప్రతి దశలోనూ అప్రమత్తంగా ఉండాలని, పోలింగ్ రోజున ఏలాంటి లోపాలు తలెత్తకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ఓటర్ల సౌలభ్యం, పోలింగ్ కేంద్రాల నిర్వహణ, సామగ్రి వినియోగంపై ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే ఉన్నతాధికారులను సంప్రదించాలన్నారు. ఎన్నికల సమయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద సమస్యలకు దారితీసే అవకాశం ఉన్నందున, ప్రతి అధికారి తన విధిని బాధ్యతగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ ఎన్నికల అథారిటీ, మున్సిపల్ కమిషనర్ కె. సతీష్ కుమార్, తహశీల్దార్ పీ.జ్యోతి, ఎంపీడీవో బాలాజీ నాయక్, మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్ ఎంపీ ఓ జనార్దన్ రెడ్డి, ఆర్వోలు, ఏ.ఆర్. వో. లు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపు దిశగా కృషి చేయాలి

## ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేల్



**మోత్కూరుచ ఫిబ్రవరి 06 (వార్తా వేదిక సూర్య ) :** కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపే దిశగా ఏ. ఒక అవకాశాన్ని వదులుకోకుండా ప్రతిష్ట దిశగా కృషి చేయాలని యాదాద్రి భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు మున్సిపల్ బరిలో కౌన్సిలర్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న 12 మంది అభ్యర్థులకు, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జిలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను వివరించాలని, ఆయా కాలనీలలో ప్రత్యేకంగా తెలుసుకోవడంతోపాటు వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ప్రజలకు హామీలు ఇచ్చి ఎన్నికలో గెలిచిన తర్వాత అమలు చేయాలని కోరారు. ఈ ఎన్నికల్లో ప్రధానంగా హైదారాబాద్ నల్లగొండ వివిధ ప్రాంతాలలో నివసిస్తున్న ఓటర్లే కీలకంగా ఉంటారని ఆయా ఓటర్లను ముందుగా తాను ఎన్నికలు నిలబడ్డారని సమాచారం ఇవ్వడంతో పాటు ఓటు వేసే విధంగా చర్యలు తీసుకోవాలని కిరణ్ కుమార్ రెడ్డి, సామేల్ అభ్యర్థులకు, ఎన్నికల ఇన్చార్జిలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ సంధ్యారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండగోని రామచంద్రుగౌడ్ , డిసిసి ఉపాధ్యక్షులు పైళ్లసోమిరెడ్డి, ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరి రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.



# 28 వ వార్డులో డాక్టర్ రేఖల శ్రీనివాస్ ప్రచారం




**యాదాద్రి భువనగిరి బ్యూరో ఫిబ్రవరి 6 ( వార్తా వేదిక సూర్య ) :** 28వ వార్డు బి.ఆర్.ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గుమ్ముల సరిత మల్లేశం గారి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 28వ వార్డ్ ఇన్చార్జ్ డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, చిందం మల్లికార్జున్, మాజీ కౌన్సిలర్ వెల్దుర్తి రఘు, వార్డు అధ్యక్షుడు నర్సిరెడ్డి, హీరేకర్ అమర్నాథ్, తదితర నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ఒక్కసారి అవకాశం ఇవ్వండి సేవకుడిగా పని చేస్తా

- 2వ వార్డు అభ్యర్థి పాపట్ల నరహరి
- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత



**యాదాద్రి భువనగిరి/వార్త వేధిక సూర్య:** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో 2 వ వార్డులో బి ఆర్ ఎస్ అభ్యర్థి పాపట్ల నరహరి ప్రచారం జోరుగా కొనసాగుతుంది. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి 2వ వార్డులో ప్రచారం నిర్వహించారు.బి ఆర్ ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి పాపట్ల నరహరి నీ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ప్రచారంలో జనాలు భారీగా పాల్గొన్నారు.జనాల హోరు చూస్తుంటే పాపట్ల నరహరి విజయం ఖాయం అయినట్లే అంటూ వార్డు ప్రజలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా అభ్యర్థి పాపట్ల నరహరి మాట్లాడుతూ మన వార్డు సామాన్యుడిగా మి ముందుకు వస్తున్నాను ఇప్పటి వరకూ ఎలాంటి పదవి లేకున్నా మి కోసం ఎన్నో సేవలు చేశాను. ఇప్పుడు మీకు సేవ చేసే అవకాశం వచ్చింది అందుకే పోటీలోకి దిగాను.అధికారం ఉన్నోళ్లకే ఓటు వేసి గెలిపిస్తే పనులు జరగవు ప్రశ్నించే వాళ్ళకి , ప్రతిపక్షంలో ఉన్న వారికి అవకాశం ఇస్తే కొట్లాడి పనులు చెపిస్తారనీ అన్నారు. పదవి ఉన్నా లేకున్నా మి కోసం నేను ఎప్పుడూ సేవ చేయడానికి సిద్ధమే నన్ను గెలిపిస్తే అందరికి అందుబాటులో ఉండి వార్డు అభివృద్ధి హే లక్ష్యంగా పని చేస్త అని తెలిపారు.



# ప్రాచీన శివాలయ బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**చౌటుప్పల్, వార్తావేదిక సూర్య :** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ప్రాచీన శివాలయ బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈరోజు ప్రాచీన శివాలయం వద్ద మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని వాల్ పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది. కార్యక్రమానికి దేవాలయ అధ్యక్షులు పాలకూర్ల సతీష్ గౌడ్ మరియు గౌరవ అధ్యక్షులు పాలకుర్ల గిరి గౌడ్, వీరమల్ల కేశవులు గుప్తా, పాలకూర్ల యాదయ్య గౌడ్ (సూర్య) ప్రధాన కార్యదర్శి సురపల్లి జోహార్ ఆలయ పూజారి రాజమౌళి, మేకని అంజయ్య, గంగాపురం సాయి గౌడ్, అచ్చిని ప్రవీణ్, ఆర్టిస్ట్ శ్రీను, వెంకటేష్ పాల్గొన్నారు.



# కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు ప్రారంభోత్సవం

## ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, కార్పొరేటర్ లచ్చిరెడ్డి

**ఎల్ బి నగర్, ఫిబ్రవరి 06(వార్త వేదిక సూర్య) :** బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ పరిధిలోని కాప్రాయి చెరువు కట్ట కింద ఉన్న శాతవాహన నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ లచ్చిరెడ్డి, బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, అనిల్ చౌదరి, అధ్యక్షులు నందిరాజు లక్ష్మీ నారాయణ, కోశాధికారి చిరంజీవులు, ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు మరియు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# సీ.సీ.రోడ్డు, ఓపెన్ జిమ్‌కు శంకుస్థాపన





**ఎల్ బి నగర్, ఫిబ్రవరి 06(వార్త వేదిక సూర్య):** నాగోల్ డివిజన్ పరిధిలో దాదాపు 78 లక్షలతో రాజ్యలక్ష్మి కాలనీ లో సీ.సీ.రోడ్డు మరియు రాజీవ్ స్వగృహ అపార్ట్మెంట్. బి బ్లాక్ నందు ఓపెన్ జిమ్ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిస్థానిక కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ పాల్గొన్నారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు. గతంలో చిన్నపాటి వర్షానికి పలు కాలనీలు ముంపునకు గురయ్యేవని ప్రస్తుతం బాక్స్ డ్రైన్స్, ట్రంక్ లైన్స్ నిర్మాణాల వల్ల ముంపు సమస్యల నుంచి ప్రజలకు విముక్తి కలిగించడం జరిగింది అని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ భారస నాయకులు ఆనంతుల రాజిరెడ్డి, చెరుకు ప్రశాంత్, డివిజన్ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి, రంగేశ్వరి, సతీశ్ యాదవ్, ఆజాద్, సీతా రాములు, పీ.ఎం.ఆర్.రాజు, శ్యామ్, భాస్కర్ ,పలు కాలనీల అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చిట్టిగల్ల వీరయ్య మరణం సిపిఐ కి తీరని లోటు

## సిపిఐ పార్టీ మండల కార్యవర్గ సభ్యులు పసుల నరసింహ



**మోటకొండూరు/వార్త వేధిక సూర్య :** చిట్టిగల్ల వీరయ్య మరణం సిపిఐ కి తీరని లోటనీ సిపిఐ పార్టీ మోటకొండూరు మండల కార్యవర్గ సభ్యులు పసుల నరసింహ అన్నారు.మోటకొండూరు మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సీనియర్ నాయకులు చిట్టిగల్ల వీరయ్య గత రెండు నెలల నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఈరోజు శుక్రవారం ఉదయం 8 గంటలకు తన ఇంటిలో తుది శ్వాస విడిచారు. వీరయ్య మృతదేహానికి సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు పసుల నరసింహ, మంచాల రాధమ్మ ,బోడిగే సుదర్శన్ తో కలసి ఎర్ర జెండా కప్పి నివాళులర్పించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ వీరయ్య ఆయన భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజా పోరాటాలకు ఆకర్షితుడై గత 40 ఏళ్ల నుండి కమ్యూనిస్టు పార్టీ సభ్యునిగా పాల్గొని కీలక పాత్ర పోషించిన నాయకుడు వీరయ్య అయినా మరణం సిపిఐ పార్టీకి తీరం లోటనీ అన్నారు. ఆయన మృతి పట్ల సిపిఐ మండల కార్యదర్శి గాధగాని మాణిక్యం సంతాపం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు గ్రామ శాఖ కార్యదర్శి పసుల నర్సింహ,మండల సహాయ కార్యదర్శి బొడిగే సుదర్శన్,మహిళా విభాగం మండల కార్యదర్శి , 2వ వార్డు మెంబర్ మంచాల రాధమ్మ, హామాలి సంఘం గ్రామ ఉప అధ్యక్షుడు చిట్టిగల్ల వెంకన్న,సభ్యులు సంగపాక శివమ్మ, అడేపు చంద్రమ్మ ,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గోన్నారు.

# చిలుకూరు గ్రామ ప్రజలతో ఉంటా

*22వ వార్డు కౌన్సిలర్ ఆయన స్వతంత్ర అభ్యర్థి గరుగురాజు*



**మోయినాబాద్, ఫిబ్రవరి 06 ( వార్త వేదిక సూర్య) :** పదవి ఉన్నా లేకపోయినా గ్రామ ప్రజలతో ఉంటానని జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ గరుగురాజు ముదిరాజ్ అన్నారు. మోయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని చిలుకూరు 22వ వార్డు కౌన్సిలర్ ఆయన స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలో ఉన్నానని. ఈ సందర్భంగా శుక్రవారం ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ, జీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గతంలో అనేక సేవా కార్యక్రమాలు చేశానని ఇంకా చేయాల్సింది చాలా ఉందని గుర్తు చేశారు. భవిష్యత్తులో కూడా వార్డు ప్రజల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి 22వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని తెలిపారు. ప్రతి ఇంటికి న్యాయం, ప్రతి సమస్యకు పరిష్కారం అనే నినాదంతో ముందుకు సాగుతున్నానని , వార్డు ప్రజలు ఆశీర్వదించు భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలు కోరారు.



# 14వ వార్డు అభ్యర్థి మార్గం పూజశివకృష్ణ ఇంటింటా ప్రచారం

**చౌటుప్పల్, వార్తా వేదిక సూర్య, ఫిబ్రవరి 06 :** కమలం కొవ్వు గుర్తుకు ఓటు వేసి కౌన్సిలర్ గా గెలిపించాలని మార్గం పూజ శివకృష్ణ యాదవ్ ఓటర్లను కోరారు. శుక్రవారం ప్రచార కార్యక్రమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 14వ వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని ఓటర్లతో మాట్లాడుతూ కమలం పువ్వు పైన అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. అవకాశమిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని ఓటర్లకు తెలిపారు. కౌన్సిలర్ గా గెలవకముందుకే ఈఎల్వి ఫౌండేషన్ సహకారంతో బోరు వేయించానని ఓటర్లకు తెలియపరిచారు. సీరియల్ నెంబర్ 3 పైన ఓటు వేసి తనను ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో అల్మాస్పేట గౌతమ్, పాండు,పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు,యువకులు,స్థానిక ఓటర్లు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలు మూఢనమ్మకాలు వీడాలి

## ఎం ఎన్ ఎస్ యూత్ జాతీయ అధ్యక్షుడు అచ్చుత్ రాజ్



**వనపర్తి/వార్త వేధిక సూర్య :** వనపర్తి జిల్లా ఏదుల మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపు చివరి రోజున విద్యార్థులకి ప్రశంసా పత్రాన్ని మరియు మెడల్స్ ని అందజేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అచ్చుత్ రాజ్ పాల్గొని విద్యార్థులకి చక్కటి మోటివేషన్ క్లాస్ ఇవ్వడం జరిగింది.తాను మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ అంటే క్రమశిక్షణ ఇక్కడ నేర్చుకున్న ఈ క్రమశిక్షణ భవిష్యత్తులో ప్రతి చోట ఉపయోగపడుతుందని అన్నారు. విద్యార్థులు ఫోన్ అవసరం ఉన్న మేరకు వాడాలని ఎక్కువసేపు ఫోన్ తో ఉండి సమయం వృధా చేసుకోవద్దని సూచించారు. అనంతరం రాత్రి మండల ప్రజా పరిషత్ ఆవరణలో ప్రజలకు మూఢనమ్మకాల నిర్మూలన శాస్త్రీయ దృక్పథం పై అచ్చుత్ రాజ్ మ్యాజిక్ లు చేసి కళ్లకు కట్టినట్టుగా చూపించారు. మూఢనమ్మకాల వల్ల ప్రజలు నష్టాన్ని తెలుసుకొని శాస్త్రీయంగా జీవించాలని అనేక మ్యాజిక్ లతో వాటి వెనకాల ఉన్న శాస్త్రీయతను వివరిస్తూ ప్రజలకు మూఢనమ్మకాల నిర్మూలన శాస్త్రీయ దృక్పథంపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాటమోని పరుశురామ్ యాదవ్ మాట్లాడుతూ ప్రజలు మూఢనమ్మకాలు నమ్మి మోసపోవద్దని మంత్రతంత్రాలను నమ్మద్దని తెలిపారు అలాగే ఎంతో దూరం నుండి ఏదుల మండలానికి వచ్చి ఎన్నో విషయాలు తెలియజేసిన అచ్చుత్ రాజ్ ని ఏదుల సర్పంచ్, వార్డ్ మెంబర్లు, ఎన్ఎస్ఎస్ క్యాంప్ కోఆర్డినేటర్స్, మండల ప్రజల సమక్షంలో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన కుంధేళ్ళ అర్జున్ యాదవ్ కి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎం.ఎన్.ఎస్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల లోకేష్, ఎంఎన్ఎస్ తెలంగాణ రాష్ట్ర యూత్ అధికార ప్రతినిధి కొండ గొర్ల రజనీకాంత్,యూత్ నాయకులు మడ్డి మహేష్, శివ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.



# నిలిగొండ శివ శంకర్ గెలుపుకై మాజీ కౌన్సిలర్ నిలిగొండ లలిత జహంగీర్ ప్రచారం

**భువనగిరి/వార్త వేధిక సూర్య :** మున్సిపల్ ఎన్నికల్లో బాగంగా భువనగిరి మున్సిపాలిటీలో 9వ వార్డులో బీఅర్ఎస్ అభ్యర్థి నిలిగొండ శివ శంకర్ నీ భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ కౌన్సిలర్ ఎనబోయినలలిత జహంగీర్ ఇంటికీకి తిరిగి ప్రచారం నిర్వచించారు.ఈ కార్యక్రంలో ఎనబోయిన జహం గీర్ ,కొలుపుల నాగరాజు ,నిలిగొండ ప్రభాకర్, భూస కృష్ణ ,ఎనబోయిన చంద్రశేఖర్ ,కొలుపుల హరి, సురేష్ ,మచ్చేందర్, శివ ,రవి ,ప్రవీణ్, మహేష్, చింతల శివ తదితరులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
హైదరాబాద్
శనివారం, ఫిబ్రవరి 07, 2026



## చౌటుప్పల్, నారాయణపురం

# ప్రమాదకంగా మారిన రావిరాల బ్రిడ్జి

- ప్రమాదం జరిగిన పట్టించుకోరా
- ఆగిన అలుగు సాగని పనులు
- పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు
- రావిరాల గ్రామ ప్రజలకు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు
- ఆగిపోయిన బ్రిడ్జి పనులు వెంటనే మొదలు పెట్టాలి



**మహేశ్వరం, ఫిబ్రవరి 06, వార్త వేదిక సూర్య :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ జిహెచ్ఎంసి పరిధి రావిరాల గ్రామంలో వర్షాకాలంలో భారీ వర్షాలు కురవడంతో చెరువు నిండి చెరువు నుండి అలుగు భారీగా పారడంతో అప్పటి పరిస్థితులకు అనుగుణంగా బ్రిడ్జ్ ని తవ్వి నూతన పైప్ లైన్లు వేశారు. వాటర్ పూర్తిగా పోకపోవడంతో కొంత భాగం పైపులు తీసేవేసి తవ్వి అలాగే వదిలేశారు. చెరువు నుండి నీరు వెళ్లిపోయిన తర్వాత మళ్లీ పైప్ లైన్ వేస్తామని అధికారులు చెప్పి వెళ్ళిపోయారు. చెరువు నుండి పూర్తిగా వాటారు రావడం ఆగిపోయాయి అయినా బ్రిడ్జ్ పనులు మాత్రం సాగడం లేదు నెలలు గడుస్తున్న ఆర్ అండ్ బి అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు నిమ్మకు నీరెత్తినట్టు అధికారులు చేస్తున్నారు. పలు పత్రికల్లో కథనాలు వచ్చిన అధికారులకు చెప్పిన పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా అధికారులు చేస్తున్నారని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బ్రిడ్జ్ పనులు చేయకుండా తవ్వి అలాగే వదిలేయడం వల్ల గ్రామానికి కొత్తగా వచ్చేవారు తెలియక ప్రమాదం జరిగే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం గ్రామ ప్రజలు ఆర్ సి ఐ లో డ్యూటీ కి వెళ్లే వాహన దారులు, ఇతర వానదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయాల్లో చాలా ఇబ్బందికరంగా ఉందని తెలియక ప్రమాదం జరిగే అవకాశం ఉందని వెంటనే బ్రిడ్జి పనులు మొదలు పెట్టాలని అధికారులకు గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.తవ్వి వదిలేసిన బ్రిడ్జ్ వద్ద పైపులు వేసి ప్రజలకు వాహనదారులకు ఇబ్బంది లేకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

### జిల్లా కాంగ్రెస్ నాయకులు తడక వెంకటేశ్వర్లు



**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 6 ( వార్తా వేదిక సూర్య) :** కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు తడక వెంకటేశ్వర్లు ఉన్నారు . శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి కొయ్యడ రజని శ్రీను గౌడ్ తో కలిసి ఆయన ఇంటింటికి తిరిగి చేతి గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు . పేదల సంక్షేమ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ గెలుపుతోనే మున్సిపాలిటీ అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొయ్యడ శ్రీను గౌడ్, గునిగంటి రమేష్ గౌడ్, మోటే రాజు ,ఏలే హరి శంకర్ గునిగంటి వెంకటేష్ , సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు తీరుస్తా ..

- ఆశీర్వదించి గెలిపిస్తే అభివృద్ధి పరుస్తా...
- 11 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కారుపోతుల వెంకన్న



**మోత్కూరు, ఫిబ్రవరి 06 (వార్త వేదిక సూర్య) :** ప్రజల కష్టాలు తెల్సినవాడిని.. ప్రజా సమస్యల తీర్చేవాడిని.. నన్ను ప్రజలు ఆదరించి ఆశీర్వదిస్తే... వార్డును అభివృద్ధి పరుస్తానని 11 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కారుపోతుల వెంకన్న గౌడ్ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని... నికార్సైన కార్యకర్తగా ఉన్న తనకు పార్టీ అధిష్టానం గుర్తించి.. 11వ,వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా బి ఫామ్ ఇవ్వడం సంతోష కరమన్నారు. తనకు ఒక్కసారి అవకాశం ఇచ్చి కౌన్సిలర్ గా గెలిపిస్తే... తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిల సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతానని పేర్కొన్నారు.

# నేడు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

- ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలి
- బీఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జ్ ధర్మేందర్ రెడ్డి



**మోత్కూరు: ఫిబ్రవరి 06 (వార్త వేదిక సూర్య ) :** మోత్కూరు మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఈ నెల 7న మధ్యాహ్నం ఒంటిగంటకు శ్రీ రామ లింగేశ్వర స్వామి ఆలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు నిర్వహించనున్న బైక్ ర్యాలీని ప్రజలు, బారాస కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేయాలని మున్సిపల్ బారాస ఎన్నికల ఇంఛార్జి నేవూరి ధర్మేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.. శుక్రవారం నాడు ఆయన మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ, ఈ ర్యాలీ ద్వారా కాంగ్రెస్ అవలంబిస్తున్న వైఫల్యాలు ప్రతి ఓటరుకు చేరాలన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపును ఖాయం చేసేలా ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు .ఈ కార్యక్రమానికి మాజీ తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల తర్వాత ఏ అభివృద్ధి సాధించలేకపోయిందని, ఆ పార్టీ వైఫల్యాలను ప్రజల ముందు ఉంచాలన్నారు.మోత్కూరు పురపాలక సంఘాన్ని తిరిగి అభివృద్ధి దిశగా నడిపే సామర్థ్యం బిఆర్ఎస్ అభ్యర్థులకే ఉందని ధర్మేందర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజలు ఆదరించి బారాస అభ్యర్థులను గెలిపించాలని ధర్మేందర్ రెడ్డి కోరారు. ఈ సమావేశంలో మండల పట్టణ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, జంగ శ్రీను, మాజీ మార్కెట్ చైర్మన్ కొణతం రెడ్డి, చిప్పలపల్లి మహేంద్ర నాథ్, రాష్ట్ర నాయకులు రచ్చ లక్ష్మీనరసింహా రెడ్డి, సీపీఎం నాయకులు మాటూరి బాలరాజు, బొల్లు యాదగిరి, మోత్కూరు, అడ్డగూడూరు సీపీఎం మండల కార్యదర్శులు గుండు వెంకట నర్సు, బుర్రు అనిల్, అడ్డగూడూరు బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, పట్టణ కార్యదర్శి గజ్జి మల్లేష్, నాయకులు పానుగుల విష్ణు, పూలపెల్లి జనార్దన్ రెడ్డి, వెలుగు సోమయ్య ఎలేందర్, బండి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం స్వప్న గెలుపునకు మహిళలంతా ఒక్కటై కదలాలి

### ఎమ్మెల్యే సామేల్



**మోత్కూరు, ఫిబ్రవరి 06 (వార్తా వేదిక సూర్య ) :** మున్సిపాలిటీ పరిధిలోని. 6వ,వార్డు అభ్యర్థిగా ముందుకు సాగుతున్న గడ్డం స్వప్న సోమ నర్సయ్య మద్దతుగా శుక్రవారం నాడు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ఇందిరానగర్ కాలనీ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం మహిళలతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అన్నింటికీ మహిళల పేర్లే రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, పోటీ చేసే అభ్యర్థి కూడా మహిళ అభ్యర్థి అయినందున మహిళలంతా ఒకటై గడ్డం స్వప్న సోమనర్సయ్య కు అండగా ఉండాలని, ఈనెల 11 లో జరిగే ఎన్నికల్లో సేపన్న ను అధికం మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, నాయకులు మందుల సురేష్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అభ్యర్థులు విస్తృత ప్రచారం





**మోత్కూరు, ఫిబ్రవరి 06( వార్తా వేదిక సూర్య ) :** మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని 2,3,4, 9,10,,11 వార్డులలో శుక్రవారం నాడు బారాస శ్రేణులు గడపగడపకు తిరిగి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బారాస ఎన్నికలు ఇంచార్జ్ నేవూరి ధర్మేందర్ రెడ్డి , మోత్కూరు అడ్డగూడూరు, మండల అధ్యక్షులు పొన్నే బోయిన రమేష్, కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు కొనతం యాకుబ్ రెడ్డి, తిప్పలపల్లి మహేందర్ నాథ్, మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనరసింహారెడ్డి, నాయకులు ఐతగాని వెంకన్న ,మామిడి సర్వయ్య, బయ్యని పిచ్చయ్య, గజ్జి మల్లేశం, కొండ సోంమల్లు , బోడ శ్రీను, మర్రిఅనిల్ , గుంటి దేవా, కట్ట ఇంద్రజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# రెండవ వార్డు సుర్వి మంజుల ఇంటింటి ప్రచారం



**చౌటుప్పల్, వార్తా వేదిక సూర్య, ఫిబ్రవరి 06 :** చౌటుప్పల్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ రెండవ వార్డ్ అభ్యర్థి సుర్వి మంజుల నరసింహ గౌడ్ తాళ్లసింగారం & కొత్తపేట కాలనీలో ఇంటింటికి తిరిగి మహిళలకు బొట్టు పెట్టి ఓట్లను అభ్యర్థించారు. సుర్వి మంజుల నరసింహ గౌడ్ మాట్లాడుతూ తనను గెలిపిస్తే స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో రెండవ వార్డులో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని, అలాగే స్మశాన వాటిక సమస్యలను, స్థానికంగా ఉన్నటువంటి అంగన్వాడి సమస్యను, గుడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మోరీలు నిర్మిస్తామని మరియు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలను తమ సమస్యలుగా భావించి నాయకురాలుగా కాకుండా మీకు సేవకురాలుగా ఉంటానని అన్నారు. ప్రచారంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## 10వ వార్డులో ఇమ్రాన్‌కు మద్దతుగా ఎమ్మెల్సీ నెల్లికంటి ప్రచారం



**యాదాద్రి జిల్లా భువనగిరి, ఫిబ్రవరి 6 ( వార్తా వేదిక సూర్య) :** భువనగిరి పట్టణంలోని 10వ వార్డులో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం గడపగడపకు తిరుగుతూ ఓటర్లను సిలిండర్ గుర్తుపై ఓట్లేసి అభ్యర్థించారు. బీఆర్ఎస్, సిపిఐ, సిపిఎం మద్దతుతో పోటీ చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి ఎండీ ఇమ్రాన్‌కు పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న వ్యక్తి ఇమ్రాన్ అని, కార్మికులు, పేదలు, మధ్యతరగతి వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేసే నాయకుడిగా ఆయనకు మంచి గుర్తింపు ఉందన్నారు. పదో వార్డులో మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యం వంటి సమస్యల పరిష్కారానికి ఇమ్రాన్ విజయం అత్యంత అవసరమని తెలిపారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ ప్రజల పక్షాన నిలబడే అభ్యర్థిని గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఓటరుపై ఉందని ఆయన పిలుపునిచ్చారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పదో వార్డులో ఇమ్రాన్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి బాలగాని సత్యనారాయణ , ఏ ఐ టీయూసీ జిల్లా నాయకులు సామల శోభన్ బాబు, సామల భాస్కర్ నాయకులు గాదెగాని మాణిక్యం చింతల మల్లేష్ బద్దం వెంకట్ రెడ్డి షర్ఫోద్దిన్ సతీష్ అదిల్ ఇర్ఫాన్ రిజ్వాన్.బి ఆర్ఎస్ నాయకులు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి మోహన్ రెడ్డి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## 1వ వార్డులో జోరుగా సాగుతున్న వెంకన్న ప్రచారం. .

- ప్రచార పర్వంలో పల్లెర్ల వెంకన్న ముందంజ
- ఓటర్లను.ఆకర్షిస్తున్న అభ్యర్థి వెంకన్న



**మోత్కూరు : ఫిబ్రవరి 06( వార్త వేదిక సూర్య) :** మోత్కూరు మున్సిపాలిటీ 1వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పల్లెర్ల వెంకన్న ప్రచార పర్వంలో ముందంజలో కొనసాగుతున్నారు. తనకు ఒక్క సారి అవకాశం కల్పించి కౌన్సిలర్ గా గెలిపిస్తే వార్డులో సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కృషి చేస్తానని ఓటర్లకు విన్నవిస్తున్నారు. శుక్రవారం నాడు వెంకన్న ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ నెల 11 న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో 1వ వార్డు ఓటర్లు చెయ్యి గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ...తనను కౌన్సిలర్ గా గెలిస్తే తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ సహకారంతో వార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పారిశుద్ధ్య నిర్వహణ, వీధి దీపాలు, విద్యుత్ స్తంభాల ఏర్పాటు తో పాటు మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తామని హామీ ఇస్తూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు.ఇప్పటికే వార్డులో వందలాది మంది ఓటర్ల తో నిత్యం ఇంటింటి ప్రచారం చేస్తూ.. ఓటర్లను ఆత్మీయంగా పలకరిస్తూన్నారు.ఈ వార్డులో ఎమ్మెల్యే సామేల్ సైతం ప్రచారం నిర్వహించారు. ఎక్కడ విన్నా..పల్లెర్ల వెంకన్న గెలుపు పై జోరుగా చర్చలు వినిపిస్తున్నాయి.12 వార్డుల్లో... 1 వ వార్డులో పల్లెర్ల వెంకన్న కౌన్సిలర్ గా కాంగ్రెస్ పార్టీ తొలి బోణీ కొడుతుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## 8వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతా

### పన్నాల శ్రీవిద్య , శ్రీనివాస్ రెడ్డి

**మోత్కూరు: ఫిబ్రవరి 06 ( వార్త వేదిక సూర్య ):** మోత్కూరు మున్సిపాలిటీ 8వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పన్నాల శ్రీవిద్య, శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం నాడు వెంకటేశ్వర కాలనీ, అంబేద్కర్ చౌరస్తా ప్రాంతాలల్లో ఇంటింటికీ ఆచారాన్ని ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా స్థానికులు ఆమెను ఆత్మీయంగా ఆహ్వానించారు. అనంతరం. ప్రజలను ఉద్దేశించి శ్రీవిద్య మాట్లాడుతూ తనను గెలిపిస్తే, ఈ 8వ వార్డును మోత్కూరులో ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దేందుకు నేను నిబద్ధతతో పనిచేస్తానని అన్నారు .మీ ఓటు నా కోసం కాదు, ఈ వార్డు అభివృద్ధి కోసం. . హస్తం గుర్తుకు ఓటు వేస్తే, మీ సమస్యలను గడువు పెట్టి పరిష్కరించే బాధ్యత నాది భరోసా ఇచ్చారు. .ప్రచారంలో మహిళలు, యువత, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మోత్కూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగర వేయడం ఖాయం

### యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు దాసరి ప్రవీణ్



**మోత్కూరు: ఫిబ్రవరి06 (వార్తా వేదిక సూర్య ) :** పేదల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపిస్తాయని యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు దాసరి ప్రవీణ్ అన్నారు శుక్రవారం నాడు స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు చేయి గుర్తుకు ఓటు వేసి ప్రజలు బ్రహ్మరథం పట్టనున్నారని తెలిపారు. వార్డులల్లో 12 12 వార్డులు గెలుపొందుతాయని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో మోత్కూరు మున్సిపల్ పీఠం కాంగ్రెస్ జెండా ఎగరవేయనుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని అవగాహన ర్యాలీ

**మోత్కూరు: ఫిబ్రవరి06 (వార్తా వేదిక సూర్య ) :** మోత్కూరు పోరాపాలక సంఘం పరిధిలోని ఓటర్లందరూ 100% ఓటు హక్కును వినియోగించుకోనుటకు ఈనెల 7 న పట్టణంలోని అవగాహన ర్యాలీని నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమీషనర్ కే సతీష్ కుమార్ శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి అధికారులు, ప్రజలు ఓటర్లు ప్రతి ఒక్కరూ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## సేవకుడిగా వస్తున్న ఆశీర్వదించండి

### 19 వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కోటే శ్రీ రాములు



**మొయినాబాద్, జనవరి 06 (వార్తా వేదిక సూర్య) :** మొయినాబాద్ మున్సి పల్ పరిధిలోని అప్పోజీ గూడ 19 వార్డులో ఎన్నికల బరిలో కోటి శ్రీరాములు . ప్రచారంలో భాగంగా శుక్రవారం మీడియా సమావేశంలో అయినా మాట్లాడుతూ మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని చిలుకూరు అప్పోజి గూడ గల 19 వార్డులో ప్రచారంలో ఆయన బీఆర్ఎస్ పార్టీ తరపు కౌన్సిలర్ అభ్యర్థిగా బరిలో ఉన్నానని 19 వ,వార్డు ప్రజలు ఆదరించి ఆశీర్వదించాలని అందరికీ అందుబాటులో ఉండి వారి సమస్యలు లేకుం డా చూసుకుంటానని సమస్యలే పరిష్కారంగా అందుబాటులో ఉంటూ అండగా ఉంటానని అన్నారు వార్డులో విద్య వైద్యా నికి మొదటి ప్రాధాన్యతరిస్తానని ప్రభుత్వాల ద్వారా వచ్చే సంక్షేమ పథకాలను వార్డు సభ్యులకు అందేలా చూసుకుంటానని వార్డు ప్రజలకు సేవ చేయాలని ఉందని ఒక అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు.



## గ్రామస్తులు ఆశీర్వదిస్తే 1వ వార్డు అభివృద్ధి చేస్తా

### 1వ వార్డు బీజేపీ అభ్యర్థిని దర్గా వందననరేందర్

**మొయినాబాద్, ఫిబ్రవరి 6 (వార్త వేదిక సూర్య) :** మొయినాబాద్ మున్సిపాలిటీ చిలుకూరు 1వ వార్డు బీజేపీ అభ్యర్థి దర్గా వందన నరేందర్ ప్రచారంలో భాగంగా మీడియాతో మాట్లాడుతూ 1వ వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు లేకుండా చూసుకుంటానని అందరికీ అండగా ఉంటానని, నన్ను గ్రామ ప్రజలు ఆశీర్వదించి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మొయినాబాద్ మునిసిపాలిటీ ఒకటో వార్డు బీజేపీ అభ్య ర్థిని దర్గా వందన నరేందర్ ఓటర్లను ఎన్నికల ప్రచారం లో భాగంగా శుక్రవారం ఆమె గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఓటర్లతో ఆమె మాట్లాడుతూ నన్ను భారీ మెజారిటీతో గెలిపిస్తే ప్రజల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని ఆమె హామీ ఇచ్చారు. కమలం పువ్వు గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించాల ని ఆమె ప్రజలను కోరారు.



## 1వ వార్డులో విస్తృతంగా ప్రచారం

### కాంగ్రెస్ అభ్యర్థి జొన్నాడ రాధిక సత్యనారాయణ ముదిరాజ్

**మొయినాబాద్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 06 (వార్తా వేదిక సూర్య) :** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని చిలుకూరు 1వ, వార్డులో ప్రచార పర్వంలో కాంగ్రెస్ పార్టీ జొన్నాడ రాధిక సత్యనారాయణ ముదిరాజ్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. శుక్రవారం నాడు వార్డు పరిధిలో వందలాది ఓటర్లు పార్టీ , కార్యకర్తలు మద్దతు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈనెల జరిగే మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లు చెయ్యి గుర్తుపై ఓటేసి అత్యధిక ఓట్లతో గెలిపించాలని ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. తనను అధిక మెజారిటీతో గెలిపించినట్లైతే వార్డులో సమస్యలు లేకుండా చూసుకుంటానని ఒక్కసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని ఆమె ఓటరు మహాశయులను కోరారు.

## ఘనంగా సైన్స్ ఫెయిర్



మహేశ్వరం, ఫిబ్రవరి 6 వార్త వేదిక సూర్య : సెన్స్ ఫెస్ట్ 2026 తో ప్రభుత్వ పాఠశాలవిద్యార్థుల సృజనాత్మక తను వెలుగు లో కి తీసుకొస్తున్న ఆర్చ్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ, రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం లోని ఆర్చ్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో టెక్ ఫెయిర్ 2026 నాదర్గుల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా జరిగింది. రంగారెడ్డి జిల్లా లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలు, బడంగ్పేట్, బాలాపూర్, మీర్పేట్, మల్లాపూర్, కుర్మలగూడ జిల్లెల్గుడా, అల్మాస్గూడ, కర్మాంఘాట్, చంపపేట్, ఇంజాపూర్, సాహెబ్ నగర్,లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాల్గొని , పనికి రాని వ్యర్థాల తో రోబో లు, డ్రోన్ నమూనా లు, వివిధ సృజనాత్మక సైన్స్ ప్రాజెక్ట్ లు ప్రదర్శనలో ఉంచి వారి నైపుణ్యాన్ని ప్రదర్శించారు స్ఫూర్తి కాలేజీ లెక్చరర్ శరత్ వాలంటీర్స్ ఆర్చ్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ సీఈవో సంకి షా, సభ్యులు, రీధి, ఆజ్రా, పూనా, మనోజ్ , సవ్య, మాధవి, సుకన్య, లక్మీ, కావ్య, శ్వేత , టీచర్స్ పాల్గొని విద్యార్థుల కి బహుమతులు, సర్టిఫికెట్ లు అందజేశారు ఈ కార్యక్రమంలో నాదర్గుల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు. డి సత్తయ్య, ఉపాధ్యాయులు సత్యనారాయణ, శ్రీనివాస్ అబ్దుల్ ఖాన్, నరేందర్ రెడ్డి బీరప్ప, రవీందర్ రెడ్డి, రమేష్ రాధిక, అమృత,రత్నా ప్రభా, గీత శ్యామల, విద్యార్థుల కు అభినందనలు తెలిపారు ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సృజనాత్మకత ను వెలుగు లో కి తీసుకొస్తున్న ఆర్చ్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ కు ధన్యవాదాలు విద్యార్థులు, ఉపాధ్యాయులు తెలియజేశారు.

# యశోద ఆస్పత్రిలో అరుదైన చికిత్స

**హైదరాబాద్, ఫిబ్రవరి 6 :**

సోమాజిగూడలోని యశోద హాస్పిటల్స్ వైద్యులు, 10 నెలల వయసున్న బాలుడికి సోకిన అరుదైన కంజెనిటల్ అమేగాకారియోసైటిక్ థ్రోంబోసైటోపెనియా అనే వ్యాధిని విజయవంతంగా నయం చేశారు. ఇది వంశపారంపర్యంగా వచ్చే బోన్‌మారో సమస్య. దీనివల్ల రక్తంలో ప్లేట్‌లెట్స్ గణనీయంగా తగ్గిపోయి, ప్రాణాంతక రక్తస్రావం జరిగుతూ ఉంటుంది. దీనికి ఏకైక శాశ్వత పరిష్కారం హెమటోపోయిటిక్ స్టెమ్ సెల్ ట్రాన్స్‌ప్లాంటేషన్. అరుదైన ఈ చికిత్సను ఈ బాలుడికి విజయవంతంగా నిర్వహించారు యశోద హాస్పిటల్స్ వైద్యులు.ప్లేట్‌లెట్స్ కౌంట్ నిరంతరంగా తక్కువగా ఉండటంతో ఆ బాలుడిని యశోద హాస్పిటల్‌కు తీసుకువచ్చారు. సమగ్ర క్లినికల్, ల్యాబొరేటరీ పరీక్షల తర్వాత వ్యాధిగా నిర్ధారించారు. ఆ బాలుడి గ్రూప్‌నకు పూర్తిగా సరిపోయే దాత దొరకకపోవడంతో మరో సమస్య ఎదురైంది. అయితే బాలుడి తండ్రిని హాప్లో ఐడెంటికల్ స్టెమ్ సెల్ దాతగా ఎంపిక చేసి, ఆలస్యం చేయకుండా ట్రాన్స్‌ప్లాంట్ ప్రక్రియను పూర్తి చేశారు.ట్రాన్స్‌ప్లాంట్ తర్వాత ఆసుపత్రిలో ఉన్న సమయంలో, ఆహారం తింటున్నప్పుడు అవి శ్వాసనాళంలోకి వెళ్లడంతో మరో సమస్య ఎదురైంది. బాలుడికి అకస్మాత్తుగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఏర్పడింది. ఆక్సిజన్ తగ్గడం, గుండె వేగం తగ్గడం వంటి సమస్యలు తలెత్తాయి. వెంటనే పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో చేర్చి, నాలుగు రోజుల పాటు మెకానికల్ వెంటిలేషన్ అందించారు. వైద్యుల నిరంతర పర్యవేక్షణతో బాలుడు పూర్తిగా కోలుకున్నాడు. ప్రస్తుతం బాలుడి రక్తంలో ప్లేట్‌లెట్ కౌంట్స్ మెరుగుపడ్డాయి. ప్లేట్‌లెట్ ట్రాన్స్‌ఫ్యూషన్ అవసరం లేకుండానే బాలుడి ఆరోగ్యం నిలకడగా ఉంది. దీంతో ఆపరేషన్ విజయవంతమైందని వైద్యులు ప్రకటించారు. సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ డాక్టర్, సీనియర్ కన్సల్టెంట్ హెమటో-ఆంకాలజీ, BMT ఫిజీషియన్ కరణం అశోక్ కుమార్ ఈ కేసు గురించి మాట్లాడుతూ " కంజెనిటల్ అమెగాకారియోసైటిక్ థ్రోంబోసైటోపెనియా అనేది చాలా అరుదైన, తీవ్రమైన వ్యాధి. సకాలంలో స్పందించకపోతే ఇది ప్రాణాంతకం కావచ్చు. స్టెమ్ సెల్ ట్రాన్స్‌ప్లాంటేషన్ దీనికి ఏకైక పరిష్కారం. ఈ కేసు ద్వారా ప్రారంభ దశలోనే వ్యాధిని గుర్తించడం, అత్యాధునిక సౌకర్యాలు అందుబాటులో ఉండటం ఎంత ముఖ్యమో అర్థమవుతుంది, మల్టీడిసిప్లినరీ కేర్‌తో, పీడియాట్రిక్ బ్లడ్ డిజార్డర్స్‌కి కూడా విజయవంతంగా చికిత్స చేయవచ్చు" అని తెలిపారు.ఈ చికిత్స విజయవంతం కావడంలో యశోద హాస్పిటల్స్ హెమటాలజీ & ట్రాన్స్‌ప్లాంటేషన్, పీడియాట్రిక్స్, ట్రాన్స్‌ఫ్యూషన్ మెడిసిన్, క్రిటికల్ కేర్, నర్సింగ్, హాస్పిటల్ మేనేజ్‌మెంట్ విభాగాలకు తల్లిదండురుల కృతజ్ఞత చెప్పారు. గతంలో ప్రాణాంతకమని భావించిన అనేక రకాల పీడియాట్రిక్ బ్లడ్ డిజార్డర్స్, నేడు ఆధునిక వైద్య పురోగతి వల్ల నయం చేయవచ్చని ఈ కేసు నిరూపిస్తోంది. అయితే, వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించడం, సరైన చికిత్స అందించడం అత్యంత కీలకమని గుర్తుచేస్తోంది.




# కార్మిక వ్యతిరేక విధానాలపై సమరభేరి

- ఆశ వర్కర్ల కు శ్రమకు తగ్గ ఫలితం ఏది
- ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సారత్రిక సమ్మె జయప్రదం చేయండి
- ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి
- సిఐటియు మండల కన్వీనర్ ఏదుల సునీత



**నాంపల్లి ఫిబ్రవరి 06(వార్త వేదిక సూర్య ):** నల్లగొండ జిల్లా నాంపల్లి మండల కేంద్రంలో శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి తరుణ్ గారికి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాలు పిలుపుమేరకు 2026 ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త స్వారత్రిక సమ్మె జయప్రదం చేయా లని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక సంఘాలు కార్మిక చట్టాలు లేని దేశంగా మార్చాలని కార్మి కుల్ని నిరాయుదులను చేసి పెట్టుబడిదారుల పారిశ్రామికవేత్తలు కార్పొరేట్లకు బంగారు పళ్లెంలో పెట్టి బహుమానం ఇచ్చేందుకు సిద్ధమైందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్ అనుకూల విధానాలను ఉపసంహరించేలా కార్మిక వర్గం ప్రతిఘటనకు పూనుకోవాలని, ఐక్యంగా సమరసిర పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్(సిఐటియు)మండల అధ్యక్షురాలు రమవత్ కవిత, జిల్లా కమిటీ సభ్యురాలు కోరే లలిత, సిర్ర మమత, యాదమ్మ, లక్ష్మమ్మ శంకరమ్మ అరుణ సైదమ్మ శోభ విజయలక్ష్మి అండాలు అంజమ్మ రజిత అనిత సైదమ్మ నాగమణి విజయలక్ష్మి భాగ్యమ్మ పాల్గొన్నారు

# యూరియా ఆన్‌లైన్ విధానాన్ని రద్దు చేయాలి

- యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందుల్లో రైతులు
- పట్టించుకునే నాధుడే కరువు
- సిపిఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి
- రైతు వేదిక వద్ద ధర్నా




**నాంపల్లి ఫిబ్రవరి 6(వార్త వేదిక సూర్య) :** నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం లో శుక్రవారం అగ్రికల్చర్ ఆఫీసు ముందు రైతుల ధర్నా ఈ సందర్భంగా సిపిఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ రైతులు ఆన్లైన్లో బుక్ చేసుకుంటేనే యూరియా ఇస్తామంటూ దానివల్ల చిన్న కారు సన్న కారు రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు ఒకవేళ బుక్ చేసుకుందామని యాప్ ఓపెన్ చేసిన కొద్ది సెకండ్లలోని స్టాక్ అయిపోయిందని చూపించడం రైతులను ఆందోళనకు గురి చేస్తుందని ఆయన అన్నారు రైతులు యూరియా గురించి వారం రోజుల నుండి పడిగాపులు కాస్తా ఉన్నారని పనులు వదిలేసుకుని వచ్చిన యూరియా దొరకని పరిస్థితి అని ఆయన అన్నారు. రైతు సహకార సంఘాల ద్వారా ఇచ్చే యూరియాని ప్రైవేటు వాళ్లకు లైసెన్స్ ఉన్న రెండు షాపులకి పర్మిషన్ ఇవ్వడం పరిమితి చేయడం వల్ల అగ్రోస్ సంస్థ మరియు(NDCMS నల్గొండ డిస్టిక్ ఆపరేటివ్ మార్కు ఫెడ్ సొసైటీ) ఈ షాప్ ఎక్కడుందో రైతులకు తెలియని పరిస్థితి రెండు షాపుల ద్వారా యూరియా అందిస్తున్నాము అని చెప్తా ఉన్నారు కానీ షాపు బోర్డు లేకున్నా షాపు లేకుండా లైసెన్స్ లేకున్నా ఇలా విచ్చలవిడిగా అమ్ముకుంటున్న పట్టనట్టు అధికారులు నిర్లక్ష్యంగా వహిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అగ్రోస్ సేవా సంస్థ వారు అందులో మందులు తీసుకుంటున్న వారికి ప్రాధాన్యత ఇస్తూ ఎక్కువ లాభాలతో అమ్ముతున్నారని వారికి తోసినట్టుగా ఇస్తున్నారని రైతులు ఆందోళన చెందుతున్నారు అని అన్నారు,రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వాలు రైతుల పట్ల నిర్లక్ష్యంగా వహిస్తూ కార్పొరేట్ సంస్థలకు ప్రైవేటు సంస్థలకు ఎరువుల షాపుల్ని లాభాల బాటలో నడవడానికి ప్రయత్నిస్తున్నాయన్నాయని చట్టాలు చేస్తున్నారని మండిపడ్డారు ఇప్పటికైనా రైతులకు అందుబాటులో ఎరువులని ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు సహకార సంఘం ద్వారానే యూరియా సరఫరా చేయాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో రైతులు అబ్బనబోయిన వెంకటయ్య పల్లె కోటిరెడ్డి, పెద్దిరెడ్డి మోహన్ రెడ్డి, జల ముత్యాలు, కోరె యాదయ్య, గాదెపాక రమేష్, ఏదుళ్ళ రాములు, జాల కిరణ్, సైదులు , కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వేధింపులు, ఈవ్ టీజింగ్ సమస్యలుంటే సమాచారమివ్వాలి

## షీ టీం అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ రామ్ రెడ్డి




**నల్లగొండ , ఫిబ్రవరి 6 (వార్తా వేదిక సూర్య )** కళాశాల విద్యార్థులకు ఏదైనా వేధింపులు, ఈవ్ టీజింగ్ సమస్యలు ఉంటే వెంటనే సమాచారం ఇవ్వాలని షీ టీం అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ రామ్ రెడ్డి కోరారు.నల్గొండ లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వ) లో నల్గొండ షీ టీం వారి ఆధ్వర్యంలో శుక్రవారం కళాశాల విద్యార్థినుల కు మహిళల పై ముఖ్యంగా కళాశాల విద్యార్థిని, విద్యార్థుల కు జరుగుతున్న అత్యాచారాలు, వేధింపులు, డ్రగ్స్ నియంత్రణ, మానవ అక్రమ రవాణా గురించి అవగాహన కల్పించారు. షి టీం వాట్సప్ నెంబర్ తెలిపారు. షీ టీం హెడ్ కానిస్టేబుల్ సిహెచ్ నరసింహ మాట్లాడుతూ, ప్రస్తుత సమాజంలో జరిగే నేరాలు, కళాశాల విద్యార్థుల పై అత్యాచారాలు సోషల్ మీడియా పై వారి ప్రభావం తెలిపి,సోషల్ మీడియాలో జరిగే నేరాల గురించి ఎవరైనా ఫిర్యాదు చేస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచి క్షుణ్ణంగా పరిశోధన చేసి నేరస్తులకు శిక్ష పడే విధంగా చూస్తామని తెలిపారు ఇలాంటి నేరాల పట్ల విద్యార్థినిలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. మానవుల అక్రమ రవాణా గురించి తద్వారా జరిగే పర్యవసానాల గురించి విద్యార్థులకు తెలిపారు. కళాశాల అధ్యాపకులు డాక్టర్ సుంకరి రాజారామ్ మాట్లాడుతూ, షీ టీం ద్వారా విద్యార్థులకు ముఖ్యంగా సోషల్ మీడియా పై ప్రత్యేకమైన అవగాహన కలిగి ఉండాలని, కొత్త వారి పరిచయాలు నమ్మకూడదు అని, అలాగే మానవ అక్రమ రవాణా ద్వారా, వ్యక్తులను మోసం చేసి లేదా బలవంతంగా ఇతర ప్రాంతాలకు తీసుకెళ్లి, వారి మీద శ్రమ లేదా లైంగిక దోపిడీ చేయడం, ఇలా అక్రమ రవాణా చేసి వారిచేత బాల కార్మికత్వం, లైంగిక దోపిడీ, బలవంతపు పనులు అవయవాల అక్రమ వ్యాపారం చేస్తున్నారని దీని అరికట్టడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమానికి షీ టీం సభ్యులు విజయలక్ష్మి, జ్యోతి, శ్రీనివాస్ మరియుఆర్ట్స్ గ్రూపు హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ డాక్టర్ సాలయ్య గారు, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ దయానంద్, డాక్టర్ అమృత వసంత, చైతన్య సుధ, పుష్పలత అధ్యాపకులు శైలజ, నగేష్, నవిలా తదితరులు పాల్గొన్నారు.

# బ్యాట్ గుర్తుకు ఓటేసి గెలిపించండి : పుష్పాల శ్రీజ



**నల్లగొండ , ఫిబ్రవరి6 (వార్తా వేదిక సూర్య )** నలగొండ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ అభ్యర్థిగా బ్యాట్ గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పుష్పాల శ్రీజ డివిజన్ ప్రజలను కోరారు. శుక్రవారం ఆరో డివిజన్లో విస్తృతంగా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడుతూ.. కార్పొరేటర్ అభ్యర్థిగా స్వతంత్ర అభ్యర్థిగా ప్రజల అభిప్రాయం మేరకు పోటీలో నిలబడడం జరిగిందన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ డివిజన అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు. అభివృద్ధి నా లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కారం దిశగా పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుష్పాల శ్రీనివాస్ (కూర ), వెంకటరమణ, జయంత్, అక్షయ, ప్రదీప్, యశ్వంత్, వేణు, శేఖర్, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

# పంటల రక్షణ పేరుతో విద్యుత్ ఫెన్సింగ్ ప్రాణాంతకం

**పెద్దపల్లి, ఫిబ్రవరి.6(వార్త వేదిక సూర్య):** అడవి జంతువుల నుండి పంటల రక్షణ పేరుతో విద్యుత్ ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తే ప్రాణాంతకమని ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యుత్ ఫెన్సింగ్ వేయవద్దని ఎన్పీడీసీఎల్ ఎస్ఈ గంగాధర్ హెచ్చరించారు. అ డవి జంతువుల నుంచి పంటలను కాపాడుకునేందు కు వరి పొలాలు, వ్యవసాయ భూముల చుట్టూ అక్రమంగా విద్యుత్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం వల్ల తీవ్రమైన విద్యుత్ ప్రమాదాలు సంభవిస్తున్నాయని పెద్దపల్లి సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ గంగాధర్ తెలిపారు. ఈ ప్రమాదాల కారణంగా గతంలో అనేక చోట్ల రైతులు, వ్యవసాయ కూలీలు, అలాగే పశువులు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు చోటుచేసుకున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ లైన్లకు నేరుగా లేదా అనధికారికంగా వైర్లు అనుసంధానించి ఫెన్సింగ్ చేయడం పూర్తిగా చట్టవిరుద్ధమని, ఇది అత్యంత ప్రమాదకరమైందని స్పష్టం చేశారు. రాత్రి వేళల్లో ఈ ఫెన్సింగ్ మరింత ప్రమాద కరంగా మారి, పొలాల్లో పనిచేసే రైతులు, కూలీలు తెలియక తాకితే ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీస్తుందని తెలిపారు. విద్యుత్ ఫెన్సింగ్ కారణంగా మనుషులకే కాకుండా, ఆవులు, ఎద్దులు, మేకలు వంటి పశువులు కూడా విద్యుదాఘాతానికి గురై మృత్యువాత పడుతున్నాయని ఎస్ఈ తెలిపారు. ఇది వారి కుటుంబాలకు తీరని నష్టం కలిగిస్తోందని పేర్కొన్నారు. అక్రమంగా విద్యుత్ ఫెన్సింగ్ ఏర్పాటు చేసిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా సోలార్ ఆధారిత ఫెన్సింగ్, గార్డింగ్, ఇతర సురక్షిత వ్యవసాయ పద్ధతులను వినియోగించు కోవాలని ఆయన సూచించా రు. ప్రజలు తమ పరిసరాల్లో ఎక్కడైనా అక్రమ విద్యుత్ ఫెన్సింగ్ ఉన్నట్లు గమనిస్తే వెంటనే సంబంధిత విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వాలని ఎస్ ఈ కోరారు. విద్యుత్ ప్రమాదాల నివారణ కు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు .

# సీఎం కప్ వాలీబాల్ విజేత గట్టుప్పల



**గట్టుప్పల.ఫిబ్రవరి.6(వార్త వేదిక సూర్య):** మునుగోడు లో నిర్వహించిన సీఎం కప్ టోర్నమెంట్ లో నియోజకవర్గ స్థాయి వాలీబాల్ పురుషుల జట్టు ప్రథమ స్థానం గట్టుప్పల మండల క్రీడాకారులు గెలుపొందారు.ఖో ఖో విభాగంలో పురుషుల జట్టు ద్వితీయ స్థానం మహిళల జట్టు ద్వితీయ స్థానం గట్టుప్పల మండల క్రీడాకారులు గెలుపొందారని అధికారులు తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడాల్లోనూ రాణించాలని ఉన్నత స్థాయి కి ఎదగాలని క్రీడాకారులను అధికారులు ప్రజా ప్రతినిధులు అభినందించారు.

# మేళ్ళవాయిలో వైభవంగా శ్రీ అందెబండ లక్ష్మీనరసింహస్వామి రథోత్సవం



**నాంపల్లి ఫిబ్రవరి 6 (వార్తా వేదిక సూర్య ):** నల్గొండ జిల్లా నాంపల్లి మండలం మేళ్ళవాయి గ్రామంలో శ్రీ అందెబండ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి ఉత్సవాల్లో భాగంగా చివరి రోజైన శుక్రవారం (06-02-2026) ఉదయం స్వామి వారి రథోత్సవం నేత్రపర్వంగా సాగింది. తెల్లవారుజాము నుండే భక్తులు స్వామి వారిని దర్శించుకోవడానికి పోటెత్తారు.మంగళవాయిద్యాలు, గోవింద నామస్మరణల మధ్య భక్తులు రథాన్ని లాగారు. రథాన్ని పూలతో మరియు మామిడి తోరణాలతో ఎంతో అందంగా అలంకరించారు.ఉదయం రథాంగ హోమం నిర్వహించిన అనంతరం రథోత్సవం ప్రారంభమైంది. రాత్రికి జరిగే ఏకాంత సేవలతో ఈ బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.ఈ కార్యక్రమంలో మేళ్ళవాయి గ్రామ ప్రజలు, పరిసర ప్రాంతాల భక్తులు మరియు ఆలయ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటు వేయండి

## మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్




**హుస్నాబాద్, ఫిబ్రవరి.6(వార్త వేదిక సూర్య):** హుస్నాబాద్ పట్టణంలో అభివృద్ధి పరుగులెత్తాలంటే టిఆర్ఎస్ అభ్యర్థుల కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్సీ తక్కల్లపల్లి రవీందర్ రావు, మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం హుస్నాబాద్ పట్టణంలోని 6, 7, 8, 18, 19 వార్డుల్లో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకసారి కాంగ్రెస్ పార్టీని నమ్మి దేవుడు లాంటి కెసిఆర్ ను దూరం చేసుకున్నామని, మరోసారి వాళ్ళ గారడి మాటలు నమ్మి మోసపోవద్దని ఓటర్లకు పిలుపునిచ్చారు. గారడీ మాటలు, మోసం చేయడంలో అక్కడ సీఎం రేవంత్ రెడ్డి ఇక్కడ మంత్రి పొన్నం ప్రభాకర్ ముందుంటారని అన్నారు. ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని అధికారంలోకి వచ్చాక మొండిచూాయి చూపించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దేని అన్నారు. బాగా అభివృద్ధి చేస్తే పొన్నం ఇంటింటికి తిరిగి ఓట్లు ఎందుకు అడుగుతున్నాడని ప్రశ్నించారు. అభివృద్ధి జరిగితే ప్రజలే ఓట్లే వేస్తారు కదా అని అన్నారు. మంత్రి పొన్నంకు మాటలు తప్ప పనులు చేయడం చేతకాదు అన్నారు. ఎదుటివాళ్లను బురిడీ కొట్టించి ప్రయోజనం పొందడమే ఆయన లక్ష్యం అని విమర్శించారు.

మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మాటతప్పిన కాంగ్రెస్కు బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను నెలకు రూ.2500లు, తులం బంగారం,స్కూటీల గురించి అడిగి నిలదీయాలని అన్నారు. హుస్నాబాద్ పట్టణంలో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలిచి మున్సిపల్ను కైవసం చేసుకుంటే రాష్ట్ర ప్రభుత్వంతో కొట్లాడి ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ను కొట్టే దెబ్బకు 6 గ్యారంటీలు మొత్తం అమలు కావాలన్నారు. మంత్రి పొన్నం చెప్పే అబద్ధాల కోరు మాటలను నమ్మి మోసపోవద్దని బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి హుస్నాబాద్ అభివృద్ధికి బాటలు వేయాలని వారు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల అభ్యర్థులు, స్థానిక బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కేసీఆర్ ఫామ్ హౌస్ కే పరిమితమయ్యారు : కిషన్ రెడ్డి

**మెదక్, ఫిబ్రవరి 6, వార్త వేదిక సూర్య :** రామాయంపేటలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రఘునందన్ రావు భారీ బహిరంగ సభలో పాల్గొన్నారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ ముఖ్యమంత్రి ఉన్న సమయంలో ఫామ్ హౌస్ కే పరిమితమయ్యారు ఎంపీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ సీటు గెలవలేదని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ భూమి వికరించి డబ్బులు దోచుకుంటుందని మండిపడ్డారు. అనంతరం మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ సిద్దిపేట కోమటి చెరువును ఖర్చు చేసి అభివృద్ధి చేశారు రామాయణం దత్తత తీసుకొని మల్లెచెరువుకు 100 కోట్లు కూడా కేటాయించలేదు రామాయంపేట ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులను బిఆర్ఎస్ నాయకులు బెదిరింపులకు గురిచేస్తే ఊరుకునే ఊరుకునే ప్రసక్తి లేదని మండిపడ్డారు పద్మాదేవేందర్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉండి రామాయంపేట ను ఏలాంటి అభివృద్ధి చేయలేదని మండిపడ్డారు.

# పాక్ రాజధానిలో ఆత్మాహుతి దాడి

- 31 మంది మృతి..
- ప్రార్థనా స్థలంలో జరిగిన పేలుడు



**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 6 (వుదయం):** పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో ఒక ప్రార్థనా స్థలంలో జరిగిన పేలుడు ఘటనలో కనీసం 31మంది మరణించగా, డజన్ల కొద్దీ ప్రజలు గాయపడ్డారు. కాగా, దీనిని ఆత్మాహుతి దాడిగా అనుమానిస్తున్నారు. స్థానిక వార్త నివేదికల ప్రకారం, ఫెడరల్ రాజధానిలోని షెహజాద్ టౌన్ ప్రాంతంలో గల షియా మసీదు తర్లాయ్ ఇమామ్‌బార్గాలో ఈ పేలుడు సంభవించింది. ఉజ్బెకిస్తాన్ అధ్యక్షుడు షవకత్ మిర్జియోయెవ్ రెండు రోజుల అధికారిక పర్యటనలో ఉన్న సమయంలో ఈ పేలుడు చోటు చేసుకుంది.

పోలీసు బృందాలు, సహాయక దళాలు వెంటనే ఘటనా స్లానికి చేరుకొని, సహాయక చర్యలు ప్రారంభించారు. పాకిస్తానీ వార్తాపత్రిక ఇంతకు ముందు ఈ ఘటనలో కనీసం 80 మంది గాయపడ్డారని పేర్కొంది. పేలుడు అనంతరం ఆసుపత్రి అధికారులు ఎమర్జెన్సీ ప్రకటించారు. చికిత్స నిమిత్తం గాయపడినవారిని పాకిస్తాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (పిఐఎంఎస్), పాలిక్లినిక్ ఆసుపత్రికి తరలించారు. ఇప్పటికే ఆన్‌లైన్‌ను ముంచెత్తుతున్న పలు వీడియోలలో భయాందోళనలతో ప్రజలు ఘటనా స్థలం నుంచి పరుగులు తీస్తున్న గందరగోళ దృశ్యాలు కనిపిస్తున్నాయి. ఘటనా స్థలిలో ఉన్న అధికారులు పరిస్థితిని నియంత్రించి, గాయపడినవారికి తోడ్పడం కనిపిస్తోంది. పేలుడు స్వభావాన్ని ఇంత తక్కువ సమయంలో నిర్ధారించలేమని, అది ఆత్మహత్య దాడి వల్ల జరిగిందా లేక ముందుగానే అమర్చిన బాంబు వల్ల జరిగిందా అనేది ఫోరెన్సిక్ బృందాలు నిర్ధారించాల్సి ఉంటుందని ఇస్లామాబాద్ కేపిటల్ టెరిటరీ పోలీసు అధికార ప్రతినిధి తాకీ జవాద్ తెలిపారు.

ఈ దాడిని ఖండిస్తూ, నగరంలోని వివిధ ఆసుపత్రులకు వస్తున్న గాయపడిన వారికి ఉత్తమ వైద్య సంరక్షణ అందించాలని పాకిస్తాన్ హోం మంత్రి మొహసిన్ నక్వీ అధికారులను కోరారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి తారిక్ ఫజల్ చౌదరి దాడిని బలంగా ఖండిస్తూ, ఇటువంటి ఉగ్రవాద చర్యలు దేశ మనోధైర్యాన్ని దెబ్బతీయలేవు. శాంతి, సహనం, స్థిరత్వం కోసం మనమందరం ఐక్యంగా నిలబడి, చట్టాన్ని అమలు చేసే సంస్థలకు సంఘీభావం తెలపడం ఈ తరుణంలో అత్యవసరమంటూ పేర్కొన్నారు. ఈ పేలుడుకు ఏ గ్రూపు బాధ్యత వహించనప్పటికీ, అనుమానాలు మాత్రం తెహ్రీక్-ఎ-తాలిబాన్ పాకిస్తాన్ (టిటిపి) లేదా ఇస్లామిక్ స్టేట్ గ్రూపుల మీద రావడం సహజమే. ఎందుకంటే, దేశంలో మైనారిటీలుగా ఉన్న షియా మతస్తులపై గతంలో జరిగిన దాడులకు ఇవే కారణమనే ఆరోపణలు వచ్చాయి. బలూచ్ వేర్పాటువాదులతో భద్రతా బలగాలు తలపడి, దాదాపు 216 మంది తీవ్రవాదులను హతమార్చిన ఒక వారం తర్వాత ఈ దాడులు చోటు చేసుకున్నాయి. గత ఏడాది నవంబర్‌లో ఇస్లామాబాద్‌లోని ఒక జిల్లా, సెషన్స్ కోర్టు భవనం బయట 12 మంది మరణానికి, 30 మంది గాయపడటానికి కారణమైన ఆత్మాహుతి దాడి జరిగిన మూడు నెలల తర్వాత ఈ ఘటన చోటు చేసుకుంది.

# మళ్లీ భగ్గుమన్న మణిపూర్

- భద్రతాదళాలకు, యువ నిరసనకారులకు మధ్య తీవ్రమైన హింస
- చూరాచాంద్‌పూర్ జిల్లాలో పూర్తి లాక్ డౌన్

**ఇంఫాల్, ఫిబ్రవరి 6 (వుదయం) :** భద్రతాదళాలకు, యువ నిరసనకారులకు మధ్య గురువారం రాత్రి తీవ్రమైన హింస చోటు చేసుకోవడంతో శుక్రవారం నాడు మణిపూర్‌లోని చూరాచాంద్ పూర్ జిల్లా పూర్తి లాక్ డౌన్ కింద ఉంది. ముఖ్యమంత్రి యుమ్నం ఖేమ్‌చంద్ సింగ్ నేతృత్వంలో నూతన రాష్ట్ర ప్రభుత్వ ఏర్పాటుపై కుకీ-జోలో చీలిక తీవ్రంగా ఉందన్న విషయం ఈ అశాంతి పట్టి చూపుతోంది.

ట్యుబాంగ్ ఫారెస్ట్ గేటు వద్ద గత రాత్రి హింస ప్రారంభమైంది. ప్రతిష్టంభనగా ప్రారంభమైన ఘటన త్వరలోనే హింసాత్మకంగా మారింది. నిరసనకారులు భద్రతా దళాలపై రాళ్లు రువ్వడంతో పరిస్థితి తీవ్రమైంది.

**భాష్పవాయువును ఉపయోగించిన భద్రతా దళాలు..**


దీనితో భద్రతా దళాలు తిరిగి సమీకృతమై రక్షణాత్మక స్థానాలను చేపట్టాయి, దీని ఫలితంగా తెల్లవారుజామున 3:00 గంటల వరకు ఒక తీవ్రమైన ఘర్షణ సాగింది. గుంపులను చెదరగొట్టడానికి అధికారులు భారీగా బాష్పవాయువు ప్రయోగించారు. స్థానికుల ప్రకారం, ఈ ఘర్షణలో ఇద్దరు గాయపడగా, ఐదుగురు నిరసనకారులను పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు.

**పూర్తి బంద్..**

తెల్లవారుజామున, కుకీ-జో కౌన్సిల్, అనుబంధ గిరిజన సమూహాలు కుకి-జో నివసించే కొండలలో పూర్తి బంద్ అమలు చేశాయి. ఈ సమ్మె ఆ ప్రాంతాన్ని విజయవంతంగా స్తంభింపజేసింది. మణిపూర్ రాజధాని ఇంఫాల్ ను మిజోరామ్‌లోని ఐజ్వాల్ కు చూరాచాంద్‌పూర్ ద్వారా అనుసంధానం చేసే కీలక రోడ్డును పూర్తిగా మూసివేశారు. వ్యాపారాలు, మార్కెట్లు, విద్యాసంస్థలు ఈ ప్రాంతంలో మూతపడ్డాయి. కేవలం అత్యవసర, ప్రధాన సేవలను మాత్రమే ఈ వీధుల నుంచి వెళ్లేందుకు అనుమతించారు.

**సామాజిక బాయ్‌కాట్...**

ఈ తాజా నిరసనల పరంపరకు ప్రధాన కారణం, ఉప ముఖ్యమంత్రి నెమ్చా కిప్జెన్, లల్లియాంగ్ మంగ్ ఖౌటే, న్గుర్సాంగ్లూర్ సనాటేతో సహా ముగ్గురు కుకీ-జో శాసనసభ్యులు కొత్తగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వంలో చేరాలనే నిర్ణయం తీసుకోవడమే. ఈ ముగ్గురు శాసనసభ్యులు ప్రత్యేక పరిపాలన కోసం తమ సమాజ ప్రధాన డిమాండ్‌కు ద్రోహం చేశారని ఆరోపిస్తూ, కుకి-జో కౌన్సిల్ అధికారికంగా వారిపై సామాజిక బహిష్కరణ ప్రకటించింది. కుకి స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ (కెఎస్ఒ) ఈ భావాన్ని ప్రతిధ్వనిస్తూ, ప్రభుత్వంలో పాల్గొనడానికి నిరాకరించిన



మిగిలిన ఏడుగురు కుకి-జో ఎమ్మెల్యేలను ప్రశంసిస్తూ, మంత్రివర్గంలో చేరిన ఈ ముగ్గురిని విమర్శించింది.

**అసెంబ్లీలో తీవ్ర ఉత్కంఠ..**

ఈ బంద్‌ను 12వ మణిపూర్ అసెంబ్లీ ఏడవ సమావేశాల ప్రారంభోత్సవానికి అనుగుణంగా ఏర్పాటు చేశారు. ఈ సమావేశాలు శుక్రవారం గవర్నర్ అజయ్ కుమార్ భల్లా ప్రసంగంతో ప్రారంభమయ్యాయి. ప్రతీకార చర్యలకు భయపడి, ముగ్గురు బహిష్కృతమైన శాసనసభ్యుల ఇళ్ల వద్ద అధికారులు భారీగా బలగాలు మోహరించారు. కాగా, కుకి ఉమెన్ ఆర్గనైజేషన్ ఫర్ హ్యూమన్ రైట్స్ తమ అసమ్మతిని మరింతగా వినిపించడానికి ఒక సామూహిక ర్యాలీ చేయనున్నట్లు సమాచారం. గిరిజన నాయకత్వం తమ బహిష్కరణ పిలుపుపై దృఢంగా నిలబడటంతో ఈ ప్రాంతంలోని భద్రతా దళాలను హై అలర్ట్‌లో ఉంచారు.

# నిమిషానికి రూ.2.5 లక్షలు

## పార్లమెంటు అంతరాయాల వల్ల కోట్లల్లో నష్టం




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 :** పార్లమెంటు బడ్జెట్ సమావేశాల సందర్భంగా చోటు చేసుకుంటున్న అంతరాయాల విలువ ఎంతో తెలిస్తే, రాజకీయ నాయకులపై ఆగ్రహం కలగక మానదు. నిమిషానికి రూ.2.5 లక్షల చొప్పున, గంటకు రూ.1.5 కోట్లు, రోజుకు రూ.9 కోట్ల చొప్పున నేటివరకూ రూ.57 కోట్ల పన్ను చెల్లింపుదారుల డబ్బు కృష్ణార్పణం అయిందన్న మాట. ఒక జాతీయ చానెల లెక్కల ప్రకారం, రాజ్యసభ, లోక్‌సభ పని చేసేందుకు గంటకు రూ. 1.5 కోట్లు ఖర్చవుతుంది. బడ్జెట్ సమావేశాలు జనవరి 28న ప్రారంభమైన తర్వాత, లోక్‌సభకు 30-35 పని గంటలను ఇవ్వగా అందులో 20-25 గంటలు అంతరాయాల వల్ల వృధా అయ్యాయి. ఇది దిగువ సభకు రూ. 30-35 కోట్ల నష్టాన్ని కలిగించిందని అంచనా. ఇక ఎగువ సభ విషయానికి వస్తే, అక్కడ 12-15 గంటలు వృధా అయ్యాయి. వాటి విలువ రూ. 18-22 కోట్లు. అంతరాయాల కారణంగా ఏర్పడిన రెండు నష్టాలను కలిపితే మొత్తం రూ. 57 కోట్లు అవుతుంది. సభ వాయిదా పడినప్పటికీ ఈ నష్టాలు కొనసాగుతాయి. ఎందుకంటే, అత్యాధునిక పార్లమెంట్ భవనం నిర్వహణ ఖర్చు, సిబ్బంది జీతాలు, భద్రతా సిబ్బందిపై చేసే వ్యయం వంటి వాటితో సహా ఇతర ఖర్చులు ఇందులో ఉన్నాయి. ఈ గణాంకాలు దశాబ్దానికి పైగా పాతవి అయినప్పటికీ, నవీకరించినవి అందుబాటులో లేనందున, ఇవి ఒక సంప్రదాయ అంచనాగా పరిగణిస్తున్నారు. గత వారం సమావేశాలు ప్రారంభం అయినప్పటి నుంచి ప్రతిపక్షాలు సభలో గందరగోళం సృష్టిస్తుండగా, సోమవారం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జనరల్ నరావణే (రిటైర్డ్) రాసిన పుస్తకం నుండి ఉటంకించడాన్ని వ్యతిరేకించడంతో నిరసనలు పెరిగాయి. పార్లమెంటరీ నియమాలను ఉటంకిస్తూ ఆయన ఈ పత్రికను చదవడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఉభయ సభలలో, ముఖ్యంగా లోక్‌సభలో జరిగిన నిరసనల కారణంగా దిగువ సభ పదేపదే వాయిదా పడింది, ప్రతిసారీ సమావేశమైన కొద్ది నిమిషాలకే ఈ పరిస్థితి తలెత్తింది. సభ్యులు నినాదాలు చేశారు, సభ మధ్యలోకి దూసుకెళ్లారు, స్పీకర్ ముందు బ్యానర్లు, ప్లకార్డులను ప్రదర్శించారు. మంగళవారం, కాంగ్రెస్ నుంచి ఏడుగురు, సీపీఐ-ఎం నుంచి ఒకరు సహా ఎనిమిది మంది ప్రతిపక్ష సభ్యులను బడ్జెట్ సమావేశాల మిగిలిన కాలానికి సస్పెండ్ చేశారు. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా కూడా ప్రతిపక్షాలు నిరసన తెలిపాయి.

# బాంగ్లాదేశ్‌లో హింసాత్మక ఘర్షణలు

## ప్రభుత్వోద్యోగుల నిరసనలో ఘటన



**ఢాకా, ఫిబ్రవరి 6 (వుదయం) :** తొమ్మిదవ జాతీయ వేతన స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బంగ్లాదేశ్ రాజధాని ఢాకా నడిబొడ్డున శుక్రవారం హింసాత్మక ఘర్షణలు చెలరేగాయి. ప్రభుత్వ ఉద్యోగులు ప్రధాన సలహాదారు ముహమ్మద్ యూనస్ అధికారిక నివాసం జమునా వెలుపల పోలీసులతో తలపడ్డారు. ఆగస్టు 2024లో జరిగిన హింసాకాండ తర్వాత మొదటిసారిగా దేశాన్ని ఒక ఎన్నికైన ప్రభుత్వం చేతికి అప్పగించాల్సిన సార్వత్రిక ఎన్నికలకు ఆరు రోజుల ముందు ఈ ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఆ హింసాకాండ అప్పటి ప్రధానమంత్రి షేక్ హసీనాను పదవి నుండి వైదొలగి భారతదేశానికి పారిపోయేలా చేసింది. 'స్వేచ్ఛాయుతమైన, న్యాయమైన' ఎన్నికలను పర్యవేక్షించడానికి యూనస్ నేతృత్వంలోని ఆపద్ధర్మ పరిపాలన ఏర్పాటు జరిగిన విషయం తెలిసిందే. తొమ్మిదవ జాతీయ వేతన కమిషన్ నివేదిక ఆధారంగా గెజిట్‌ను వెంటనే ప్రచురించి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా నిరసనకారులు షహీద్ మినార్ వద్ద గుమిగూడి జమునా వైపు కవాతు చేయడంతో ఈ ఉదయం అశాంతి ప్రారంభమైంది. కడుపులో అన్నం లేదు – నోటితో చెప్పే అభివృద్ధి దేనికి? వంటి నినాదాలు చేస్తూ, ప్రదర్శనకారులు తమ జీవనోపాధి సమస్యలను ప్రభుత్వం విస్మరిస్తోందని ఆరోపించారు.

ఉదయం 11.30 గంటలకు, నిరసనకారులు షాబాగ్‌లోని పోలీసు బారికేడ్లను ఛేదించుకుని జమున ప్రవేశ ద్వారం వైపు ముందుకు సాగారు. గుంపును చెదరగొట్టే ప్రయత్నంలో పోలీసులు వాటర్ కానాన్లు, బాష్పవాయువు, సౌండ్ గ్రెనేడ్లను ప్రయోగించి, లాఠీచార్జ్ చేశారు. నిరసనకారులు యూనస్ నివాసం వద్దకు చేరుకోకుండా నిరోధించడానికి యూనిఫాం ధరించిన దళాలను కూడా మోహరించారు. ఘర్షణలు తీవ్రమవడంతో అనేక మంది గాయపడినట్లు సమాచారం. సీనియర్ పోలీసు అధికారి, డిప్యూటీ కమిషనర్ మసూద్ ఆలం నిరసన తెలుపుతున్న ఒక అధికారిని, మీరు ఎన్నికలను దెబ్బతీసేందుకు జమునకు వచ్చారా? అని ప్రశ్నించడంతో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. ప్రభుత్వ ఉద్యోగులు మాట్లాడుతూ, పోలీసుల చర్యలు ఇలాగే కొనసాగితే తీవ్రమైన రాజకీయ పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. దాడులు కొనసాగితే మేము ఎన్నికలను బహిష్కరిస్తాం, అని ఒక నిరసనకారుడు అన్నారు. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి తాము కృషి చేస్తున్నామని పోలీసులు తర్వాత తెలిపారు. శాంతిభద్రతలు క్షీణించకుండా మేము అప్రమత్తంగా ఉన్నాం నిరసనకారులు వేరే చోటుకు వెళ్లేలా వారితో మాట్లాడుతున్నాం, అని ఆలం అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం నాటికి, షాబాగ్ , జమున పరిసర ప్రాంతాలలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అక్కడ భారీగా భద్రతా బలగాలను మోహరించారు, అధికారులు పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నారు.



# డిజిటల్ పర్యాటక వేదిక

## ఇన్‌క్రెడిబుల్ ఇండియా డిజిటల్ ప్లాట్‌ఫాం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 (పిఐబి) :** దేశంలోని సుసంపన్నమైన సాంస్కృతిక వారసత్వం, ప్రకృతి సౌందర్యం, విభిన్న పర్యాటక ఆకర్షణలను అన్వేషించాలనుకునే పర్యాటకులు, భాగస్వాముల కోసం పర్యాటక మంత్రిత్వ శాఖ 'ఇన్‌క్రెడిబుల్ ఇండియా డిజిటల్ ప్లాట్‌ఫాం' (ఐఐడీపీ) పునరుద్ధరించిన వెర్షన్‌ను ఒక సమగ్ర సాధనంగా ప్రారంభించింది. ఈ కొత్త వేదిక సందర్శకులకు దేశంలోని సాంస్కృతిక, వారసత్వ సంపద, సాహస క్రీడలు, ఆహార సంస్కృతి, ఆరోగ్య సంరక్షణ, కళలు, చేతివృత్తులు, గ్రామీణ పర్యాటకం వంటి అనేక అంశాలపై వర్చువల్ అనుభవాన్ని అందిస్తుంది. ఐఐడీపీ వేదిక కృత్రిమ మేధ ఆధారిత సాధనాన్ని ఉపయోగిస్తుంది. ఇది వాతావరణ సమాచారం, నగర అన్వేషణ, అవసరమైన ప్రయాణ సేవలను సమయానుకూలంగా అందిస్తూ సందర్శకుల అనుభవాన్ని వ్యక్తిగతీకరిస్తుంది. డిజిటల్ సమాచారాన్ని పంచుకోవడానికి, నిర్వహించడానికి ఈ వేదికలో కంటెంట్ హబ్ కూడా ఉంది.

**విమానాలు, హోటళ్ళు, క్యాబ్‌లు, బస్సులు...**

సజావుగా బుక్ చేసుకునేందుకు పోర్టల్ పలు ఆన్‌లైన్ ట్రావెల్ ఏజెంట్లు (ఓటీఏలు), భాగస్వాములతో ఒప్పందం కుదుర్చుకుంది. భారత పురావస్తు శాఖ స్మారక కట్టడాల టికెట్ బుకింగ్ సౌకర్యాన్ని కల్పించడమే కాకుండా... నమోదైన టూర్ ఆపరేటర్లు, ట్రావెల్ ఏజెంట్ల గురించి సమాచారాన్ని అందిస్తుంది. ఇందుకోసం నేషనల్ ఇంటిగ్రేటెడ్ డేటాబేస్ ఆఫ్ హాస్పిటాలిటీ ఇండస్ట్రీ (నిధి) పోర్టల్‌తో కూడా అనుసంధానమై ఉంటుంది. ఈ సమాచారాన్ని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ నేడు రాజ్యసభలో ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు.

# భారత్– జిసిసి ఎఫ్‌టిఎ నియమావళిపై సంతకాలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 (పిఐబి) :** భారత్, గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్ (జీసీసీ) మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి (ఎఫ్‌టీఏ) సంబంధించిన 'నియమావళి'పై (టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్- టీఓఆర్) గురువారం ఢిల్లీలోని వాణిజ్య భవన్‌లో భారత వాణిజ్య శాఖ అదనపు కార్యదర్శి అజయ్ భాదూ, జీసీసీ సెక్రటేరియట్ జనరల్ డాక్టర్ రాజా అల్ మర్జూఖీ సంతకాలు చేశారు. కేంద్ర వాణిజ్య– పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్, కేంద్ర సహాయ మంత్రి జితిన్ ప్రసాద, వాణిజ్య కార్యదర్శి రాజేష్ అగర్వాల్ సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. జీసీసీ–భారత్ ఎఫ్‌టీఏ పరిధి, విధివిధానాలను ఈ నియమావళి నిర్దేశిస్తోంది. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ, ఈ ఎఫ్‌టీఏ ప్రపంచ శ్రేయస్సు కోసం ఒక గొప్ప చోదక శక్తిగా పనిచేస్తుందని చెప్పారు. ఇరు దేశాల మధ్య సంబంధాలలో ఇది స్పష్టత, స్థిరత్వాన్ని తీసుకువస్తుందని, తద్వారా ద్వైపాక్షిక సంబంధాలను మరింత ఉన్నత శిఖరాలకు చేరుస్తుందని ఆయన పేర్కొన్నారు. వస్తు సేవల నిరంతర సరఫరా, పెట్టుబడుల ఆకర్షణకు ఈ ఎఫ్‌టీఏ దోహదపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. దీనితో పాటు ఉద్యోగ అవకాశాల కల్పనతో పాటు ఆహార, ఇంధన భద్రతను పెంపొందిస్తూ మన మధ్య ఉన్న ఆర్థిక బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్ సెక్రటేరియట్ జనరల్ డాక్టర్ అల్ మర్జూఖీ మాట్లాడుతూ, భారత్, జీసీసీ దేశాల మధ్య చారిత్రక వాణిజ్య సంబంధాలు ఉన్నాయన్నారు. ఈ విధి విధానాలపై సంతకాలు చేయడం ద్వారా ఇరుపక్షాలకు ప్రయోజనకరమైన ఎఫ్‌టీఏ దిశగా చర్చలు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రపంచ అనిశ్చితుల నేపథ్యంలో ఈ ఒప్పందం భారత్–జీసీసీ మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని ఆయన ప్రధానంగా చెప్పారు.



భారత్‌కు చారిత్రక వాణిజ్య సంబంధాలు ఉన్న కీలకమైన గల్ఫ్ ప్రాంతంతో వ్యాపారాన్ని మరింత విస్తరించడానికి భారత్–జీసీసీ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం గొప్ప అవకాశాన్ని కల్పిస్తుంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత్–జీసీసీ మధ్య మొత్తం వాణిజ్యం 178.56 బిలియన్ డాలర్లుగా నమోదైంది (ఎగుమతులు: 56.87 బిలియన్ డాలర్లు, దిగుమతులు: 121.68 బిలియన్ డాలర్లు). ఇది భారత్‌కు సంబంధించిన మొత్తం విదేశీ వాణిజ్యంలో 15.42 శాతానికి సమానం. గత ఐదేళ్లలో జీసీసీతో దేశ వాణిజ్యం స్థిరంగా వృద్ధి చెందుతూ సగటున ఏడాదికి 15.3 శాతం వృద్ధి రేటును నమోదు చేసింది.

భారత్ నుంచి జీసీసీ దేశాలకు ప్రధానంగా ఇంజనీరింగ్ వస్తువులు, బియ్యం, వస్త్రాలు, యంత్రాలు, రత్నాలు, ఆభరణాలు ఎగుమతి అవుతున్నాయి. జీసీసీ నుంచి భారత్‌కు ప్రధానంగా ముడి చమురు, ఎల్ఎన్‌జీ, పెట్రోకెమికల్స్, బంగారం వంటి విలువైన లోహాలను దిగుమతి చేసుకుంటోంది. మొత్తంగా చూస్తే 2024 నాటికి 61.5 మిలియన్ల జనాభా కలిగిన జీసీసీ దేశాలు.. ప్రస్తుత ధరల ప్రకారం 2.3 ట్రిలియన్ డాలర్ల జీడీపీని కలిగి ఉన్నాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా 9వ స్థానంలో ఉంది. అంతేకాకుండా భారత్‌కు ఎఫ్‌డీఐ అందించడంలో జీసీసీ ఒక ముఖ్యమైన ప్రాంతంగా ఉంది. సెప్టెంబర్ 2025 నాటికి ఈ దేశాల నుంచి వచ్చిన మొత్తం పెట్టుబడులు 31.14 బిలియన్ డాలర్లు దాటాయి.

జీసీసీ ప్రాంతంలో దాదాపు కోటి మంది భారతీయులకు నివసిస్తున్నారు. అక్కడ ఉన్న అనేక భారతీయ కంపెనీలు.. ఇరు ప్రాంతాల మధ్య ఉన్న ఈ బలమైన, చిరకాల ప్రజా సంబంధాలను మరింత బలోపేతం చేస్తున్నాయి.

# గడ్చిరోలీ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు నక్సల్స్ మృతి



**గడ్చిరోలీ, ఫిబ్రవరి 6 :** మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో గత 24 గంటలుగా భద్రతా బలగాలతో జరుగుతున్న తీవ్రమైన ఎదురు కాల్పులలో ముగ్గురు నక్సలైట్లు మరణించారు. ఈ కాల్పుల్లో ఒక ఉన్నత స్థాయి పోలీసు కమాండో కూడా మరణించగా, మరొకరు గాయపడ్డారు.

పోలీసులు సమాచారం ప్రకారం, అక్కడ నక్సల్స్ సంచరిస్తున్నారన్న నిర్దిష్ట సమాచారం మేరకు మహారాష్ట్ర పోలీసులు, సి-60 ప్రత్యేక బృందంతో కలిసి గడ్చిరోలీ అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు ప్రారంభించారు. భమ్రాగడ్ తాలూకాలో గురువారం గాలింపు చర్యలు నిర్వహిస్తుండగా, రాత్రి నుంచి ఎదురు కాల్పులు ప్రారంభమై, కొనసాగుతున్నాయి. ఈ ఘటనలో ఇద్దరు మహిళలతో సహా ముగ్గురు మావోయిస్టుల మృత దేహాలు లభ్యమయ్యాయి. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశం నుంచి ఒక ఏకే-47 రైఫిల్‌తో సహా పలు ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు వెల్లడించారు. ఇక, మావోయిస్టులతో జరిగిన ఎదురుకాల్పుల్లో సీ-60 కమాండో తీవ్రంగా గాయపడ్డారు. అతడిని హెలికాప్టర్‌లో భమ్రాగడ్‌లోని ఆస్పత్రికి తరలించగా, అక్కడ ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో మరో అధికారి కూడా గాయపడగా, అతడిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో గాలింపు చర్యలు ఇంకా కొనసాగుతున్నాయన్నారు. కాగా, 2019 నుంచీ ఇప్పటి వరకూ 7,400 మంది నక్సల్స్‌ను అరెస్టు చేయగా, 5880 మంది లొంగిపోయారని, 2010లో 1,936గా ఉన్న అతివాద వామపక్ష హింసకు సంబంధించిన ఘటనలు, 2025 నాటికి 234కు పడిపోయాయని గత మంగళవారం ప్రభుత్వం లోక్‌సభకు వెల్లడించింది.

సభలో అడిగిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, ఒక్క 2025లో భద్రతాదళాలు 364 మంది నక్సల్స్‌ను హతమార్చారని, 1022మంది అరెస్టు చేసి, 2337 లొంగుబాట్లకు వెసులు బాటు కల్పించారని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ వెల్లడించారు.

చాలా కాలంగా తీవ్రమైన అంతర్గత భద్రతా సవాలుగా ఉన్న వామపక్ష తీవ్రవాదం ఇప్పుడు కేవలం కొన్ని ప్రాంతాలకే పరిమితమైందని రాయ్ అన్నారు. ప్రభావిత జిల్లాల సంఖ్య 2018లో 126 ఉండగా, డిసెంబర్ 2025 నాటికి అది ఎనిమిదికి తగ్గిందని, వాటిలో కేవలం మూడు జిల్లాలు మాత్రమే అత్యంత ఎక్కువగా ప్రభావితమైనవిగా మిగిలి ఉన్నాయని ఆయన తెలిపారు.

# పునరుత్పత్తి హక్కు మహిళదే

## సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 (వుదయం) :** ఒక మహిళ బిడ్డను కనాలా వద్దా అనే స్వేచ్ఛ, పుట్టబోయే బిడ్డల హక్కులను అధిగమిస్తుందని శుక్రవారం సుప్రీం కోర్టు ఒక మైలురాయి తీర్పులో మరోసారి స్పష్టం చేసింది. ఒక టీనేజర్ 30 వారాల గర్భస్రావానికి అనుమతించింది. ఏ స్త్రీని తన ఇష్టానికి వ్యతిరేకంగా గర్భాన్ని మోయమని బలవంతం చేయలేమని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ (ఎంటిపి)కి అంటే గర్భస్రావానికి అనుమతిని నిరాకరిస్తూ, గర్భధారణను కొనసాగించాలంటూ బాంబే హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను జస్టిస్ బివి నాగరత్న నేతృత్వంలోని ధర్మాసనం కొట్టివేసింది. ఒక మహిళ గర్భాన్ని తొలగించుకోవాలనుకున్న సమయంలో ఆమెను దానిని పూర్తి చేయమని ఏ కోర్టూ వత్తిడి చేయలేదని సుప్రీం కోర్టు అభిప్రాయపడింది.

**కేసు ఏమిటి?**

తన 17 ఏళ్ల వయసులో గర్భం ధరించిన యువతి వయసు ఇప్పుడు 18 సంవత్సరాల నాలుగు నెలలు. కేసు విచారణకు వచ్చే నాటికి ఆమె గర్భం 30 వారాలకు చేరుకుంది. ఒక స్నేహితుడితో గల సన్నిహిత సంబంధం కారణంగా ఆ యువతి గర్భం దాల్చిందని, గర్భం కొనసాగించడం వల్ల ఆ టీనేజర్‌కు తీవ్రవమైన మానసిక, భౌతిక ప్రభావం ఉంటుందని కోర్టు పేర్కొంది.

కోర్టు ఆ యువతికి సంబంధించిన మెడికల్ బోర్డు నివేదికను పరిశీలించి, గర్భస్రావానికి అనుమతిస్తే ఆ యువతికి ఎలాంటి తీవ్రమైన ప్రమాదం జరగదని పేర్కొంది. అయితే, బాంబే హైకోర్టు మాత్రం ఆ యువతి బిడ్డకు జన్మనిచ్చి, ఆ బిడ్డను దత్తతకు ఇవ్వవచ్చనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది.

**కోర్టు ఏమంది?**

అక్రమ సంతానానికి జన్మనివ్వడం వల్ల కలిగే సామాజిక కళంకం కారణంగా, గర్భాన్ని కొనసాగించమని ఆ అమ్మాయిని బలవంతం చేయడం ఆమెను తీవ్రమైన మానసిక వేదనకు గురి చేస్తుందని ఆ యువతి తరఫు న్యాయవాది వాదించారు. ఈ నిర్ణయం ఆలస్యంగా తీసుకుంటున్నప్పటికీ, అప్పీలుదారు హక్కులను పరిరక్షించాల్సిన అవసరం ఉందని కోర్టు పేర్కొంది. ఇరు పక్షాలనూ విన్న అనంతరం, ఆ గర్భం అనుచితమైంది కావడం వల్ల దానిని కొనసాగించడానికి ఆ అమ్మాయి ఇష్టపడకపోవడమే ఇక్కడ కీలకమైన అంశమని కోర్టు వ్యాఖ్యానించింది.

అంతిమంగా పరిగణించవలసింది మైనర్ బాలికకు గర్భాన్ని కొనసాగించే హక్కు. ఆమె మైనర్ అయినందున, ఆమెకు ఉన్న సంబంధం కారణంగా ఈ దురదృష్టకర పరిస్థితిని ఎదుర్కోవలసి వస్తోందని కోర్టు వ్యాఖ్యానించింది. ఆ సంబంధం పరస్పర అంగీకారంతో సాగిందా లేదా అనేది ఇక్కడ సమస్య కాదని కూడా అది స్పష్టం చేసింది. అంతిమంగా, ఆ బిడ్డ చట్టబద్ధం కానివాడు, తల్లి ఆ బిడ్డను కనడానికి ఇష్టపడటం లేదు. తల్లి పునరుత్పత్తి స్వేచ్ఛకు ప్రాధాన్యత ఇవ్వాలి. ఒక మహిళ గర్భాన్ని కొనసాగించడానికి ఇష్టపడనప్పుడు, ఆమె అలా చేయమని ఏ న్యాయస్థానం కూడా బలవంతం చేయజాలదు," అని సుప్రీంకోర్టు నొక్కి చెప్పింది. గర్భాన్ని వైద్యపరంగా తొలగించడానికి కోర్టు అనుమతి ఇచ్చింది. ఈ ప్రక్రియకు సమ్మతి తెలుపుతూ లిఖితపూర్వక హామీ పత్రాన్ని సమర్పించమని అప్పీలుదారురాలిని కోరింది.

**జస్టిస్ నాగరత్న ఏమన్నారు..**

మనం ఎవరి ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోవాలి? ఇంకా జన్మించని బిడ్డవా లేదా ప్రసవించబోయే తల్లిదా? అని జస్టిస్ నాగరత్న ప్రశ్నించారు. గర్భాన్ని తొలగించాలా వద్దా అనే దానిపై నిర్ణయం తీసుకోవడానికి తరచుగా సమయం పడుతుందని ఆమె పేర్కొన్నారు.

ఎంటిపి చట్టం ప్రకారం నిర్దేశించిన దానికంటే మించి తొలగింపులు జరిగే సందర్భాలు చాలా ఉన్నాయి. వైద్యులు మేము చేయమంటే, వారు ఎక్కడికి వెళతారు? నకిలీ వైద్యుల దగ్గరకు, అనధికార వైద్యుల దగ్గరకు, అని జస్టిస్ నాగరత్న వ్యాఖ్యానించారు.


యాదాద్రి భువనగిరి
వార్త వేదిక సూర్య
హైదరాబాద్ శనివారం, ఫిబ్రవరి 07, 2026

## మా వందే ఫస్ట్ షెడ్యూల్ పూర్తి




ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బయోపిక్ ను "మా వందే" టైటిల్ తో సిల్వర్ కాస్ట్ క్రియేషన్స్ బ్యానర్ పై నిర్మిస్తున్నారు ప్రొడ్యూసర్ వీర్ రెడ్డి. ఎం. ఈ చిత్రంలో నరేంద్ర మోదీ పాత్రలో మలయాళ స్టార్ హీరో ఉన్ని ముకుందన్ నటిస్తున్నారు. ఎన్నో పోరాటాల కన్నా తల్లి సంకల్పం గొప్పదనే సందేశాన్నిస్తూ ప్రధాని మోదీ జీవితాన్ని యదార్థ ఘటనల ఆధారంగా అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చేలా తెరకెక్కిస్తున్నారు దర్శకుడు క్రాంతికుమార్.సీహెచ్. ఈ సినిమా అంతర్జాతీయ ప్రమాణాలతో, అత్యున్నత సాంకేతిక విలువలు, వీఎఫ్ఎక్స్ తో రూపొందుతోంది. "మా వందే" చిత్రాన్ని పాన్ ఇండియా భాషలతో పాటు ఇంగ్లీష్ లోనూ రిలీజ్ చేయనున్నారు. తాజాగా ఈ సినిమా హైదరాబాద్ లో ఫస్ట్ షెడ్యూల్ షూటింగ్ కంప్లీట్ చేసుకుంది. ఈ మొదటి షెడ్యూల్ షూటింగ్ లో సినిమాలోని పలు కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. ఈ షెడ్యూల్ కు సంబంధించిన ఫొటోస్ ను మూవీ టీమ్ షేర్ చేసింది. "మా వందే" టీమ్ మెంబర్స్ నెక్స్ట్ షెడ్యూల్ కోసం కాశ్మీర్ వెళ్తున్నారు.

"మా వందే" సినిమాను సిల్వర్ కాస్ట్ క్రియేషన్స్ సంస్థ 400 కోట్ల రూపాయలకు పైగా హ్యూజ్ బడ్జెట్ తో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. ఈ స్టోరీ డ్రివెన్ మూవీని ప్రపంచంలో తొలిసారిగా తొలిసారి ఆరి అలెక్సా 265 జెంట్రీ, కుకీ లెన్స్ తో తెరకెక్కిస్తుండటం విశేషం. హాలీవుడ్ బ్లాక్ బస్టర్ మూవీ ఆక్వామ్యాన్ లో హీరోగా నటించిన జేసన్ మమొవాను "మా వందే" చిత్రంలో ఓ కీలక పాత్రకు సంప్రదిస్తున్నారు. రవీనా టాండన్, జగపతి బాబు, శరత్ కుమార్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. స్టంట్ కొరియోగ్రాఫర్ కింగ్ సోలొమన్ , ప్రొడక్షన్ డిజైనర్ సాబు సిరిల్, ఎడిటర్ శ్రీకర్ ప్రసాద్, డీవోపీ కె.కె. సెంథిల్ కుమార్, మ్యూజిక్ డైరెక్టర్ రవి బస్రూర్ వంటి టాప్ మోస్ట్ టెక్నీషియన్స్ వర్క్ చేస్తున్నారు.




## వారణాసి ఓవర్ సీస్ హక్కులన్నీ
# రాజమౌళికేనా ?



పాన్ వరల్డ్ సూపర్ అడ్వెంచరస్ థ్రిల్లర్ 'వారణాసి'. దర్శక ధీరుడు రాజమౌళి, సూపర్ స్టార్ మహేష్ బాబు కాంబోలో రాబోతోన్న ఈ విజువల్ వండర్ గురించి రీసెంట్గా హాలీవుడ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రెమ్యునరేషన్పై మరో క్రేజీ బజ్ వైరల్ అవుతోంది. రాజమౌళి ఏ సినిమా చేసిన ఫ్యామిలీ అంతా వర్క్ చేస్తుంది. ఈ క్రమంలో రెమ్యునరేషన్ ప్యాకేజీ కిందే తీసుకుంటారు, 'వారణాసి' సినిమా కోసం మాత్రం పద్ధతి కొంచెం మార్చారట జక్కన్న. ఈ మూవీ రెమ్యునరేషన్ కింద మొత్తం ఓవర్సీస్ రైట్స్ తీసుకున్నారనే టాక్ వినిపిస్తోంది. వీటి విలువ దాదాపు రూ.160 కోట్లకు పైమాటే ఉంటుందని ఆయన టీంతో పాటు సినీ వర్గాలు చెబుతున్న మాట.

ఇక సూపర్ స్టార్ మహేష్ బాబు కూడా ఇందులో పార్ట్నర్ కాగా ఆయన కూడా భారీగానే రెమ్యునరేషన్ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. 'వారణాసి' కోసం దాదాపు రూ.200 కోట్లు తీసుకుంటున్నారని అంచనా. రాజమౌళి మూవీ అంటేనే కంప్లీట్ అయ్యేందుకు ఏళ్లు పడుతుంది. ఈ క్రమంలో ఏడాదికి ఇంత చొప్పున మూవీ కంప్లీట్ అయ్యేంత వరకూ కూడా కొంత ఇవ్వాలని ఒప్పందం చేసుకున్నారట.మూవీ రిలీజ్ తర్వాత ప్రాఫిట్స్లో షేర్ తీసుకుంటారో లేదో అనేది తెలియాల్సి ఉంది. మొత్తానికి పాన్ వరల్డ్ ప్రాజెక్టుతో అటు రాజమౌళి, ఇటు మహేష్ బాబు రెమ్యునరేషన్ విషయంలో స్ట్రాటజీ మార్చారంటూ సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.

## బన్నీకి విలన్‌గా రష్మికా



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా, కోలీవుడ్ స్టార్ దర్శకుడు అట్లీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న పాన్ ఇండియా మూవీ హాట్ టాపిక్గా మారింది. సన్ పిక్చర్స్ బ్యానర్పై కళానిధి మారన్ నిర్మిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్కి టాప్ నాచ్ టెక్నికల్ టీమ్ పనిచేస్తున్నారు. హాలీవుడ్ స్థాయికి తగ్గ వీఎఫ్ఎక్స్, భారీ యాక్షన్ సీక్వెన్స్లు, సైన్స్ ఫిక్షన్ అంశాలతో తెరకెక్కుతోన్న ఈ సినిమాపై మొదటి నుంచే అంచనాలు భారీగా ఉన్నాయి. ఇప్పటికే బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె కథా నాయికగా ఖరారవ్వడంతో మూవీపై క్రేజ్ మరింత పెరిగింది. అల్లు అర్జున్ ఇందులో రెండు డిఫరెంట్ రోల్స్లో కనిపించనున్నాడన్న ప్రచారం సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేస్తోంది. అల్లు అర్జున్ – రష్మిక కాంబో అంటేనే బాక్సాఫీస్ వద్ద సూపర్హిట్ అయింది. వీరిద్దరూ కలిసి నటించిన పుష్ప: ది రైజ్, పుష్ప 2: ది రూల్ సినిమాలు బ్లాక్బస్టర్లుగా నిలిచి రికార్డులు సృష్టించాయి. అలాంటి హిట్ జోడీ ఇప్పుడు మరోసారి కలిసి నటిస్తుండటం ఒక ఎత్తైతే, ఈసారి రష్మిక... అల్లు అర్జున్కు విలన్గా కనిపించనుందన్న టాక్ మరింత ఆసక్తికరంగా మారింది. ఇన్నాళ్లూ అల్లు అర్జున్తో ఆడిపాడి రొమాన్స్ చేసిన ఈ నేషనల్ క్రష్ ఇప్పుడు ఆయనకు విలన్గా నటిస్తూ ఫైట్లు చేస్తుందని తెలియగానే అభిమానులు కొత్త అనుభూతికి లోనవుతున్నారు.



## మృత్యుంజయ్ ఫిబ్రవరి 27న రిలీజ్

కింగ్ ఆఫ్ ఎంటర్టైన్మెంట్ శ్రీవిష్ణు ఎప్పటికప్పుడు వైవిధ్యమైన చిత్రాలతో ప్రేక్షకులను మెప్పిస్తూ వారి హృదయాల్లో తనదైన స్థానాన్ని సంపాదించుకున్నారు. ఆయన తాజా చిత్రం 'మృత్యుంజయ్'. ఈ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ హుస్సేన్ షా కిరణ్ దర్శకత్వంలో తెరకెక్కుతోంది. రమ్య గున్నం సమర్పణలో లైట్ బాక్స్ మీడియా, పిక్చర్ పర్ఫెక్ట్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్స్పై సందీప్ గున్నం, వినయ్ చిలకపాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. బ్లాక్ బస్టర్ మూవీ 'సామజవరగమన' మూవీ తర్వాత శ్రీవిష్ణు, రేబా జాన్ జంటగా నటిస్తున్నారు.

'మృత్యుంజయ్' సినిమాను ప్రపంచ వ్యాప్తంగా ఫిబ్రవరి 27న గ్రాండ్ రిలీజ్ చేస్తున్నారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను మేకర్స్ అనౌన్స్ చేశారు. పోస్టర్‌ను గమనిస్తే..పేపర్లతో నిండిన రోడ్డుపై నిలబడిన శ్రీవిష్ణుని గమనించవచ్చు. ఈ విజువల్స్ సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతున్నాయి. పక్కా ప్రమోషన్స్, ఉత్కంఠతభరితమైన కథాంశంతో 'మృత్యుంజయ్' మూవీ ప్రేక్షకులను మెప్పించేలా రూపొందుతోంది.

హీరో శ్రీవిష్ణు స్టైల్లో ఆసక్తికరమైన థ్రిల్లర్ మూవీగా మృత్యుంజయ్ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్‌గా వర్క్ చేస్తున్న ఈ చిత్రానికి విద్యాసాగర్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా కాల భైరవ సంగీతాన్ని సమకూరుస్తున్నారు. మనీషా ఎ.దత్ ప్రొడక్షన్ డిజైనర్‌గా వర్క్ చేస్తున్నారు.

## ఇట్లు అర్జున పోస్టర్ రిలీజ్

స్టార్ డైరెక్టర్ వెంకీ కుడుముల 'ఇట్లు అర్జున'తో నిర్మాణంలోకి అడుగు పెడుతున్నారు, వాట్ నెక్స్ట్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై ఇది అతని మొదటి వెంచర్. 'న్యూ గై ఇన్ టౌన్' అనిష్ హీరోగా మహేష్ ఉప్పల దర్శకత్వంలో, అనస్వర రాజన్ హీరోయిన్ గా ఈ సినిమా రూపొందుతోంది. అక్కినేని నాగార్జున వాయిస్ ఓవర్ ఇచ్చిన టైటిల్ గ్లింప్స్‌తో ఈ చిత్రం ఇప్పటికే సంచలనం సృష్టించింది. అనిష్ పుట్టిన సందర్భంగా ఒక ప్రత్యేక పోస్టర్, వీడియో విడుదల చేశారు.

పోస్టర్‌లో అనీష్ కూల్ అండ్ చార్మింగ్‌గా కనిపించారు. కొత్తగా విడుదలైన వీడియోతో మేకర్స్ ఆ పాత్ర వెనుక ఉన్న యాక్టర్ పై ఫోకస్ చేశారు. ఫైండింగ్ అర్జున వాల్యూమ్ 1 వీడియో ఒక క్యారెక్టర్‌ను పరిచయం చేయడమే కాదు ఆ క్యారెక్టర్‌లోకి వెళ్ళడానికి అనీష్ చూపించిన కమిట్మెంట్ మైండ్‌సెట్‌ను ఆవిష్కరిస్తుంది. అర్జున్ మూగవాడు, సంభాషణలపై ఆధారపడకుండా, పూర్తిగా బాడీ లాంగ్వేజ్, ఎమోషనల్ డెప్త్‌తోనే ప్రేక్షకులను ఆకట్టుకోవాల్సిన పాత్ర ఇది. కొత్త నటుడికి ఇది ఒక పెద్ద సవాలు. కానీ అనీష్ దీన్ని ఒక సవాలుగా కాకుండా, తన నటనా పరిధిని విస్తరించుకునే అవకాశంగా స్వీకరించిన తీరు ప్రత్యేకంగా నిలుస్తుంది.ఆడిషన్ సమయంలోనే అనీష్ టీమ్‌ను ఇంప్రెస్ చేయడం, పాత్రను పూర్తిగా అర్థం చేసుకున్న తర్వాత కూడా అదే ఉత్సాహంతో ముందుకు రావడం వీడియోలో స్పష్టంగా కనిపిస్తుంది. ఆ తర్వాత అతడు ప్రత్యేకంగా ప్రిపరేషన్ దశను దాటాడు. అర్జున్ ఎమోషనల్ జర్నీని లోతుగా అధ్యయనం చేయడం, షూటింగ్‌కి ముందే పాత్రను ఇంటర్నల్ గా స్వీకరించడం ఇవన్నీ అతని కమిట్‌మెంట్‌ను చాటిచెబుతున్నాయి.



## వెంకట్రామయ్య గారి తాలూకా టైటిల్ పోస్టర్ లాంచ్




సీనియర్ నటుడు మురళీధర్ గౌడ్, సీనియర్ నటి సుధ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'వెంకట్రామయ్య గారి తాలూకా'. 'జయమ్మ పంచాయతీ' మూవీ ఫేమ్ దినేష్ కుమార్ హీరోగా, ఈటీవీ ప్రభాకర్ కుమార్తె దివిజ ప్రభాకర్ హీరోయిన్‌గా నటించారు. తండ్రి, పిల్లల మధ్య భావోద్వేగాల నేపథ్యంలో వారి వారి బాధ్యతలను తెలియజేసేలా రూపొందిన ఈ సినిమాను డైరెక్టర్ సతీష్ ఆవాల తెరకెక్కిస్తున్నారు. కోమలి క్రియేషన్స్ బ్యానర్‌పై కోమలి మహేందర్ తొట్టె, సోమేష్ సారిపల్లి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ చిత్రం పల్లెటూరి నేపథ్యంలో సాగే క్యూట్ లవ్‌స్టోరీతో పాటు ఫాదర్ సెంటిమెంట్ ప్రధానంగా ఉండనుంది. ఈ చిత్రంలో సీనియర్ దర్శకుడు, రచయిత, నటుడు యనమదల కాశీవిశ్వనాథ్, మిర్చిమాధవి, జబర్దస్త్ ఫేం సత్యశ్రీ, మొగలిరేకులు సీరియల్ ఫేం ఇక్బాల్, జీవనప్రియ, గౌరీనాయుడు, హరీష్ టెక్కలి, హాసిని యామిని కీలక పాత్రల్లో నటించారు. ఈ మూవీ టైటిల్ అండ్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను తాజాగా తెలుగు ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు, ప్రముఖ నిర్మాత దగ్గుబాటి సురేష్ బాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మూవీ టీమ్ పాల్గొన్నారు. టైటిల్ చాలా బాగుందని,సినిమా కూడా బాగుంటుందని సురేష్‌బాబు అన్నారు. ఈ సందర్భంగా సీనియర్ నటుడు మురళీధర్ గౌడ్ మాట్లాడుతూ..“ఈ చిత్రంలో వెంకట్రామయ్య గారు పాత్రను నేను పోషించా. నేను మనసు పెట్టి ఆత్మతో చేసిన సినిమా ఇది. ఇందులో చాలా గొప్ప థీమ్ ఉంది. అలాగే మంచి సందేశం ఉంది. తల్లిదండ్రుల ఆవేదన, పిల్లల బాధ్యతను చెప్పే సినిమా ఇది. గొప్ప కుటుంబ కథా చిత్రంగా ఉంటుంది.” అని చెప్పారు.

సీనియర్ నటుడు కాశీవిశ్వనాథ్ మాట్లాడుతూ..“మురళీధర్ గౌడ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ సినిమా మంచి కుటుంబ కథా చిత్రంగా వస్తోంది. సెంటిమెంట్ పరంగా, అన్నిరకాలుగా మూవీ బాగుంది. హీరో దినేష్ కుమార్ మాట్లాడుతూ..“ఈ సినిమా అన్నివర్గాల వారు చూడదగ్గ చిత్రం. కుటుంబ సమేతంగా అందరూ చూడాలని కోరుతున్నా.” అన్నారు. నిర్మాత కోమలి మాట్లాడుతూ..“సింగర్ అయిన నేను ఈ సినిమాతో నిర్మాతగా మారాను. ఈ సినిమాలో నటించిన అందరూ నాకు బాగా సపోర్ట్ చేశారు. మంచి కుటుంబ నేపథ్యంలో వస్తున్న ఈ మూవీని ఉగాది సందర్భంగా రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాం. డైరెక్టర్ సతీష్ మాట్లాడుతూ..“సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. కుటుంబమంతా కలిసి ఆహ్లాదంగా చూడదగ్గ సినిమా. శతమానం భవతి, బలగం, ఆ నలుగురు లాంచి మంచి కంటెంట్ ఉన్న సినిమా. నటి మిర్చి మాధవి మాట్లాడుతూ..“నా పాత్రను చాలా చక్కగా డిజైన్ చేశారు. హీరో తల్లిగా నా పాత్ర చుట్టూ స్టోరీ చాలా మలుపులు తిరుగుతుంది. నటి సత్యశ్రీ మాట్లాడుతూ..“ఈ సినిమాలో నేను ఫ్రెండ్ రోల్ చేశాను. ఇందులో నా క్యారెక్టర్ చాలా కొత్తగా ఉంటుంది. ఇప్పటి దాకా నన్ను కామెడీ పాత్రల్లో చూశారు. ఇందులో నటనకు ఆస్కారమున్న ఎమోషనల్ క్యారెక్టర్‌లో చూస్తారు.

## గాయపడ్డ సింహం 9న టీజర్ రిలీజ్



డిఫరెంట్ ఎంటర్టైనర్స్ తో అలరిస్తున్న తరుణ్ భాస్కర్, రైటర్ డైరెక్టర్ కశ్యప్ శ్రీనివాస్‌తో కలిసి మరో యూనిక్ మూవీతో రాబోతున్నారు. ప్రస్తుతం దుల్కర్ సల్మాన్ నటిస్తున్న 'ఆకాశంలో ఒక తార' చిత్రానికి దర్శకత్వం వహిస్తున్న పవన్ సాదినేని సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని కళ్యాణ చక్రవర్తి మంథిన, భాను కిరణ్ ప్రతాప, విజయ్ కృష్ణ లింగమనేని, ఉమేష్ బన్సల్ సప్తస్వ మీడియా వర్క్స్, పిఒవి స్టోరీస్ , జీ స్టూడియోస్ బ్యానర్లపై నిర్మిస్తున్నారు. ఈ రోజు, చిత్ర నిర్మాతలు ఆకట్టుకునే పోస్టర్ ద్వారా సినిమా టైటిల్‌ను రివిల్ చేశారు. 'గాయపడ్డ సింహం' అనే టైటిల్‌తో వస్తున్న ఈ చిత్రం ఆకట్టుకునే పోస్టర్ ద్వారా సినిమా మూడ్ , నేపథ్యాన్ని ప్రజెంట్ చేస్తోంది. అమెరికన్ శైలిలో ఉన్న ఎరుపుతెలుపు రంగుల బొమ్మలతో నిండిన ఈ డిజైన్‌లో, అమెరికా జెండాను గుర్తుచేసే నక్షత్రాలు, నిలువు గీతల నేపథ్యంలో దూసుకుపోతున్న విమానం కనిపిస్తుంది. పాస్‌పోర్ట్ స్టాంప్ ఒక సాహసోపేతమైన, సెటైరికల్ కథనాన్ని సూచిస్తుంది. రివాల్వర్, డొనాల్డ్ ట్రంప్‌ను పోలి ఉన్న క్యారికేచర్, నటరాజ కాంపస్ బాక్స్ ఇవన్నీ ఆసక్తికరంగా వున్నాయి.

ఈ అంశాలు పొలిటికల్ సెటైర్, క్రైమ్, హాస్యం కలగలిసిన ఎంటర్టైనర్ ని సూచిస్తున్నాయి. "నవ్వకండి! ఇది చాలా సీరియస్ మేటర్!"అనే ట్యాగ్‌లైన్ మరింత హిలేరియస్ గా వుంది. టీజర్ ఫిబ్రవరి 9న విడుదల కానుందని మేకర్స్ అనౌన్స్ చేశారు.

## పిఠాపురంలో త్వరలో రిలీజ్ డేట్

“ప్రేయసి రావే, అయోధ్య రామయ్య, చెప్పాలని వుంది, జోరుగా హుషారుగా, ఒక్కడే, హనుమంతు, ఆలస్యం అమృతం, రెడ్ అలర్ట్” వంటి చిత్రాలతో దర్శకునిగా మంచి గుర్తింపు సంపాదించారు మహేష్ చంద్ర . తాజాగా ఆయన దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'పిఠాపురంలో'. దీనికి ఉపశీర్షిక 'అలా మొదలైంది' .

ఈ చిత్రంలో 'నటకిరీటి' డా. రాజేంద్ర ప్రసాద్, పృధ్వీరాజ్, కేదార్ శంకర్, మణిచందన, జయవాహిని, అన్నపూర్ణమ్మ ప్రధాన పాత్రల్లో నటించారు. అలాగే దాసరి పద్మ, సన్నీ అఖిల్, విరాట్, సాయి ప్రణీత్, శ్రీలు, ప్రత్యూష, రెహానా, జూ. పవన్ కళ్యాణ్, జె.డి.వి. ప్రసాద్, కె.ఎ. పాల్ రాము, జబర్దస్త్ శేషు తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

మహేష్ చంద్ర సినిమా టీమ్ బ్యానర్‌పై దుండిగల్ల బాలకృష్ణ, ఆకుల సురేష్ పటేల్, ఎఫ్.ఎం. మురళీ (గోదారి కిట్టయ్య) ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. షూటింగ్ పార్ట్ పూర్తయిన ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. త్వరలోనే విడుదల తేదీని ప్రకటించనున్నారు. ఈ సందర్భంగా దర్శకుడు మహేష్ చంద్ర మాట్లాడుతూ, “ఇది ముగ్గురు అమ్మాయిల కథలా అనిపించే ముగ్గురు తండ్రుల వ్యథ. ఈ ఇంటర్నెట్ తరం తెలుసుకోవాల్సిన అసలైన కథ ఇది. ఈ సినిమా చూస్తుంటే, చుట్టూ ఉన్న సమాజాన్ని, చాలా కుటుంబాల్ని, ఎంతోమంది జీవితాలను చూస్తున్నట్టే ఉంటుంది. ఇందులో ప్రేమ ఉంది. రొమాన్స్ ఉంది. వినోదం ఉంది. మంచి ఫంచ్ డైలాగులు ఉన్నాయి. చక్కటి పాటలు ఉన్నాయి. త్వరలో రిలీజ్ డేట్ ప్రకటిస్తాం” అని తెలిపారు.

**రాజేంద్రప్రసాద్‌కు శుభాకాంక్షలు**

'నటకిరీటి' డా. రాజేంద్రప్రసాద్ ఇటీవల ప్రతిష్ఠాత్మక పద్మశ్రీ పురస్కారం పొందిన విషయం తెలిసిందే. తెలుగు సినీ పరిశ్రమకు ఆయన చేసిన సేవలకు గానూ వచ్చిన ఈ గౌరవాన్ని పురస్కరించుకుని చిత్రబృందం హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసింది.



Printed, Published and owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No 1-32 Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri Bhuavanagiri District, Telangana State 508252., Published at H.No 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri Bhuavanagiri District, Telangana State 508252., **Editor : POLOJU SRINIVASA CHARY. RNI Regd No : TGTEL/25/A0305**, Cell : 9985389183. **Email id : vaarthavedhikasurya.yadadri@gmail.com**